



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 247 | ది. 9-12-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 247 | Date : 9-12-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |





### మీరు అమ్ముతున్న కేంద్ర సంస్థలన్నీ నెహ్రూ తెచ్చినవే:

## మోదీ సర్కార్ కు ప్రియాంక స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** వందేమాతరంపై లోక్ సభలో వాడీవేడిగా చర్చ సాగింది. అధికార పక్షం వక్రభాషణలు, ప్రతిపక్షాల కౌంటర్లతో సభ దద్దరిల్లింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని వందేమాతర గీతంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయులను గౌరవించుకోవాల్సి టైంలో చట్ట సభలో వారిని అధికార పక్షం కించపర్చడంపై ప్రతిపక్ష కాంగ్రెస్ దుమ్మెత్తిపోసింది. వందేమాతరం గీతాన్ని వక్రీకరంచడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ మోదీ సర్కర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియాంక స్పీచ్ కి సభ చప్పట్లతో మార్మోగింది. ఒకానొక దశలో అధికార పక్షం సభ్యులు కూడా చప్పట్లు కొడతారా అనే విధంగా ఆమె స్పీచ్ సాగింది.వందేమాతర ఉద్యమంతో బ్రిటీస్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను సర్మించుకోకుండా వారిని నిండు సభలో అవమానించే విధంగా అధికార పక్షం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు ప్రియాంకాగాంధీ. విరోధులు కూడా అటువంటి మహాను భావులను గౌరవిస్తారు.. కానీ అధికార నేతలకు ఇంత అహంకారం ఎందుకు ప్రియాంక గాంధీ అని మండిపడ్డారు. వందేమాతరం గీతం దేశ విభజనను ప్రోత్సహించేది ఉందంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలతో గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ లాంటి సమర యోధులను అవమానించారని ప్రియాంక అన్నారు. స్వాతంత్రంకోసం కొట్లాడిన యోధులను దోషులను చేసే ప్రయత్నం మోదీ చేశారని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం జవహర్ లాల్ నెహ్రూ పదకొండేళ్లు జైల్లో ఉన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి దేశ ప్రధానిగా 16ఏళ్లు ప్రజలకోసం ఎన్నో సంస్కరణలు తెచ్చారు.. నెహ్రూ అద్భుతమైన సంస్కరణలే లేకుండా నేడు దేశం ఈ విధంగా ఉండేదా ప్రియాంకగాంధీ అని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా మీరు అమ్ముతూ వస్తున్న కేంద్ర సంస్థలన్నీ ప్రజలకోసం నెహ్రూ తెచ్చినవే అని మోదీ సర్కార్ కు ప్రియాంకా గాంధీ గట్టి కౌంటరిచ్చారు. నెహ్రూ ఇస్రో స్థాపించకపోతే ఇవాళ మంగళ్ యాన్ సాధ్యమయ్యేదా? డీఆర్ డీవో ఏర్పాటు చేయకపోతే తేజస్ తయారు చేసేవారా?. ఐఐటీ, ఐఐఎం లు తీసుకురాకపోతే అత్యాధునిక టెక్నాలజీ మనకు అందేదా? అని ప్రశ్నించారు.ఎయిమ్స్ లాంటి ఆరోగ్య సంస్థల తీసుకురాకపోతే కరోనా లాంటి మహమ్మారిలకు మందులు కనిపెట్టేవారేనా అని అన్నారు. ఇప్పుడు మీరు చెప్పుకుంటున్న పెద్ద నిర్ణయాలు ఎలా చేసేవారని మోదీ సర్కార్ కు ప్రియాంకాగాంధీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## 2025-26 రెండో త్రైమాసికంలో 11.28 శాతం జీఎస్డీపీ వృద్ధి నమోదు

- రాష్ట్రస్థూల ఉత్పత్తిలో పరిశ్రమలు, వ్యవసాయం, సేవల రంగాల పురోగతి
- ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 17.11 శాతం జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం
- పరకామణి చోరీ చిన్న విషయమని సమర్ధింపు ఏమిటి..?
- తప్పు చేసిన ఈవోను సస్పెండ్ చేసి...అరెస్ట్ చేయించాం
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి



**అమరావతి,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :**గత పాలకులు విధ్వంసం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టి... రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా గతంతో పోలిస్తే మెరుగైన వృద్ధి రేటు గణాంకాలు నమోదు అవుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ప్రస్తుత ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ..”విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఛిన్నాభిన్నమైన వ్యవస్థను సరి చేయడం చేత కాదని పారిపోవటం లేదు... రాష్ట్రాన్ని పరుగులు పెట్టించేలా చూస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తాం. కూటమిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే భారీస్థాయిలో ప్రజలు మద్దతు పలికారు. ప్రజలు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశారు. ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని ముందుకు తీసుకెళ్లగలిగాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లాం, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లాం. డీఫంక్ట్ అయిన వివిధ కేంద్ర పథకాలను మళ్లీ పునరుద్ధరించాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను మళ్లీ రివైవ్ చేయగలిగాం. గత పాలకులు పీక్ లోడ్ సమయంలో బహిరంగ మార్కెట్ లో విద్యుత్ ను యూనిట్ కు రూ.15 చొప్పున కొనుగోలు చేసిన పరిస్థితి. పీపీఎల రద్దుతో విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. కక్ష పూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనానికి నష్టం కలిగించారు. ఈ వ్యవస్థలన్నీ గాడిలో పెట్టి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వ్యవస్థలను నిలబెట్టి ముందుకు తీసుకెళ్తున్నాం. సమర్థవంతమైన సాగునీటి వ్యవస్థను కూడా చేపట్టాం. తద్వారా 950 టీఎంసీల నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉంది. ఏపీ బ్రాండ్ పునరుద్ధరించాం. క్రమంగా పెట్టుబడులు వస్తున్నాయి.”అని ముఖ్యమంత్రి అన్నారు.

**వారసత్వంగా అప్పులే కాదు... చెత్త కూడా ఇచ్చారు..**
“రూ. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్నాం. ఎస్ఐపీబీల ద్వారా రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలియచేశాం. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు... ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చాం. గత పాలకులు విద్య శాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోంది. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకూ అవగాహన రావాల్సిన అవసరం ఉంది. జీవన ప్రమాణాలు పెరగాలంటే... జీఎస్డీపీ పెరగాలనే అంశం ప్రజలకు తెలియాల్సి ఉంది. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగింది. 2019-24 లో జరిగిన పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయింది. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ. 7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయాం. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయాం. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలిగింది. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రానికి బ్రాండ్ తగ్గితే బ్యాంకులు ఎక్కువ వడ్డీలు చెల్లించాలని డిమాండ్ పెడతాయి.

## కోటి సంతకాలతో గవర్నర్ వద్దకు జగన్



**విజయవాడ, డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** వైయస్ జగన్ గవర్నర్ దగ్గరకు వెళ్ళబోతున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకంగా కోటీ సంతకాల సేకరణ చేపట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.దానిపై నివేదికతో పాటు వినతిపత్రం అందించేందుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు వెళ్లనుంది వైసిపి బృందం. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు భాగస్వామ్యంతో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఇది ప్రైవేటు పరం చేయడమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు భాగస్వామ్యంతో చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. దీనిపై రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజల నుంచి కోటి సంతకాలను సేకరించింది. ఆ సంతకాలతోనే ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు నివేదించాలని నిర్ణయించింది.

**సంతకాలపై అనుమానం..** అయితే కోటి సంతకాల సేకరణ సవ్యంగా జరిగిందా..? లేదా..? అని పరిశీలిస్తే మాత్రం కచ్చితంగా లేదనే సమాధానం వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమి చవిచూసింది. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. పేరు మోసిన నేతలు సైతం ఓడిపోయారు. ఈ క్రమంలో చాలామంది పార్టీ నేతలు నియోజకవర్గాలకు దూరంగా ఉన్నారు. 18 నెలలు అవుతున్న నియోజకవర్గాలకు అందుబాటులోకి రావడం లేదు. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చిన వారు హాజరు కావడం లేదు. కేవలం మీడియా మేనేజ్ తో నెట్టుకొస్తున్న వారు ఉన్నారు. తూతూ మంత్రంగా కార్యక్రమాలు జరిపిస్తున్న వారు ఉన్నారు. అటువంటప్పుడు కోటి సంతకాల సేకరణ అనేది ఎలా? అనేది ఒక అనుమానమే. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వారిలో ప్రతి ఐదుగురి లో ఒకరు సంతకం పెడితేనే కోటి సంతకాల సేకరణ పూర్తవుతుంది. కానీ ప్రతి ఐదుగురిలో ఒకరు సంతకం పెట్టారు అనేది అబద్ధం.

**నిర్మాణం జరపకుండానే..** మొన్నటి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. వారి స్థానంలో కొత్త వారిని నియమించారు. ఇంకోవైపు తాజా మాజీ మంత్రులు చాలామంది ఇంకా అందుబాటులోకి రావడం లేదు. పేరుకే నియోజకవర్గ ఇన్చార్జిలు కానీ ఎక్కడా కార్యక్రమాల నిర్వహణ బాగాలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ కోటి సంతకాల సేకరణ అనేది జరిగి ఉంటుందా అన్నది అనుమానం. పైగా 17 మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయి తప్ప నిర్మాణాలు జరపలేదు. ఓ రెండు చోట్ల మాత్రం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం. చాలా చోట్ల పునాదుల స్థాయిలోనే ఉండిపోయాయి. వాటిని పూర్తి చేసి ఉండి తర్వాత ప్రైవేటుకు అప్పగించి ఉంటే దానిని ప్రైవేటు పరం అంటారే తప్ప.. అసలు నిర్మాణమే జరపకుండా%‍%% తాము మంజూరు చేసామని చెప్పుకోవడం ఏమిటంటే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మొత్తానికి అయితే కోటి సంతకాల సేకరణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్లస్ అవుతుందని ఆ పార్టీ భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు.

## ఏపీలో నాలుగు పదవులు ఖాళీ.. వారికే ఛాన్స్!



**విజయవాడ, డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఏపీలో టిడిపి కూటమి పాలన నడుస్తోంది. కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. రాజకీయ పరస్పర ప్రయోజనాలు పొందుతున్నాయి టిడిపి, బిజెపి. మరోవైపు జనసేనకు సైతం ఆ రెండు పార్టీలు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ తరుణంలో మూడు పార్టీలకు నామినేటెడ్ పదవులతో పాటు ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. కానీ జనసేనకు రాజ్యసభ స్థానం ఇంతవరకు లభించలేదు. వచ్చే ఏడాది రాజ్యసభలో జనసేన ఖాతా తెరిచే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు కాగా.. ఒకరు టిడిపి ఎంపీ ఉన్నారు. ఈ నాలుగు ఎంపీ పదవులు ఖాళీ అవడంతో కూటమి పార్టీలు సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది. నలుగురు పదవీ విరమణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. టిడిపి నుంచి సానా సతీష్ పదవి పూర్తి కానుంది. అయితే సతీష్ మొన్ననే రాజ్యసభ సభ్యుడిగా ప్రమోట్ అయ్యారు. అది మోపిదేవి వెంకటరమణ రాజీనామాతో ఖాళీ అయిన స్థానం. దాదాపు ఏడాది కాలం మాత్రమే ఆ పదవికి గడువు ఉండగా సనా సతీష్ ని ఎంపిక చేశారు. ఇప్పుడు ఆయన కూడా పదవి విరమణ చేస్తారు. మొత్తం నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ కావడంతో కూటమి పార్టీల నుంచి విపరీతమైన పోటీ ఉంటుంది.

**పరిశీలనలో గల్లా జయదేవ్ పేరు..** మొత్తం నాలుగు పదవుల్లో రెండు టిడిపికి, ఒకటి బిజెపికి, మరొకటి జనసేనకు దక్కే అవకాశం ఉంది. టిడిపికి సంబంధించి కీలక నేత. ఆయనకు పదవి ఇచ్చి ఏడాది అవుతున్న క్రమంలో మరోసారి రెన్యువల్ ఖాయం. అయితే మిగిలిన ఒక రాజ్యసభ పదవికి విపరీతమైన పోటీ ఉంది. ప్రధానంగా గల్లా జయదేవ్ పేరు వినిపిస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో గెలిచారు గల్లా జయదేవ్. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు.

## రాష్ట్ర ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలి..

- రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి



**నూజివీడు,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ ఉత్సవాలు సందర్భంగా నూజీవీడు మండలం రావిచర్ల గ్రామంలో వెంచివున్న గంగానమ్మ ఉత్సవాలు సందర్భంగా స్వామి వారిని వేదపండితులు మేళ తాళల మధ్య మంత్రి కొలుసు పార్థసారథి నీ వేద వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు..అనంతరం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని, తల్లి దయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి అన్నారు.పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని పేర్కొన్నారు.అమ్మ వారి దయ రాష్ట్రం పై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజానీకం అంతా పాడి, పంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఉత్సవాలు కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.


## వేలంప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. P. No.18 /2022 in O.S.No. 164 /2018

Between :

రాజులపాటి శివాజీ ------D. Hr

మరియు

బొల్లా చక్రవర్తి ------J. Dr

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J. Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలోగల యాదిగువ షెడ్యూలు దాఖలాఆస్థిని ది. 24.12.2025న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, మచిలీపట్నంసబ్ రిజిస్ట్రారు వారి యిలాకా,బందరు మండలం, S.N. గొల్లపాలెం, R.S. నెం. 540/2, డోర్ నెం. 3/30 రుకు చెందిన చ. గ. 140.15ల స్థలము అందు గల రేకుల ఇల్లు కు గల హద్దులు : తూర్పు: 9 అడుగుల వెడల్పు గల నడక దారి -26.6, అడుగులు దక్షిణం: సూద గాని మధు సూధనరావు-48.9 అడుగులు, పడమర : నడకదారి -25.3 అడుగులు, ఉత్తరం : తాతా వెంకటేశ్వరమ్మ -48.9 అడుగులు.

**D.Hr కిమ్మత్తు :** రూ.3,50,000/- **అమీనా కిమ్మత్తు :** రూ.5,00,000/-

**(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)**

**వేలం తేదీ. 24.12.2025**

**శీతాల ప్రసాద్, D. Hr తరపున అడ్వకేట్, మచిలీపట్నం**


### కరెంటు షాక్ గురైన బాధితులకు అండగా నిలిచిన యాదవ నేతలు..

- 8లో




## అక్రమాలకు 'కాసు'ల అండ!

- బడి పక్కనే బార్ల కోసం భారీ షెడ్లు.. నిబంధనలకు పాతర
- శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే నిర్మాణాలు
- చర్యలు శూన్యం.. వసూళ్లు ఘనం: స్థానికుల ఆగ్రహం





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం అక్రమార్కులకు వరంగా మారింది. కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీలో నిబంధనలకు తిలోదకాలిస్తూ,ఓ పాఠశాలకు కూతవేటు దూరంలో రెండు వైన్ షాపుల కోసం రోడ్డుకు ఇరువైపులా భారీ షెడ్ల నిర్మాణం యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన చైన్ మెన్లే దగ్గరుండి పనులు చేయిస్తున్నారని,ఒక్కో అధికారి లక్షల్లో దండుకుంటూ ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేశారని,టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అవినీతిమయమైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జోనల్ కమిషనర్ కే సవాల్ విసురుతున్నట్లుగా వెలుస్తున్న ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా సంబంధిత విభాగం స్పందించకపోవడం పలు అనుమానాలకు బలాన్నిస్తోంది. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించి,'మామూళ్ల' మత్తులో తూగుతున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, ప్రజలకు ప్రాణసంకటంగా మారిన ఈ అక్రమ షెడ్లను తక్షణమే కూల్చివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## చిరంజీవి అన్వా కు ఆశీస్సులు అందించిన ఎన్ఆర్ఐ గిరిబాబు



**విస్సన్నపేట,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు మేనకోడలు చిరంజీవి వేగి అన్వా నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఎన్నారై వల్లభనేని గిరిబాబు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, శ్రీ సిద్ధార్థ డైరెక్టర్ మోరంపూడి సత్యనారాయణ, గరిమెళ్ళ భాస్కరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెళ్ల నాగమణి, తెల్లదేవరపల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతులు, తెల్లదేవరపల్లి సహకార సంఘ అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, తాతకుంట్ల గ్రామ టిడిపి అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, కలగర టిడిపి సీనియర్ నాయకులు చెన్నారావు తదితరులు తమ ఆశీస్సులు అందించిన వారిలో ఉన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**జి.కొండూరు,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు అనగా డిసెంబర్ 9వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమ వుతుందని తెలిపారు.ఈ సమావేశా నికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

- 26.78 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక కాకాని నగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో 44 మంది లబ్ధిదారులకు 26 లక్షల 76,793 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్రబాబునాయుడు నిలిచారని పేర్కొంటూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగండి బాబు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెస్ పోటీల్లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ





**నందిగామ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఈ నెల 7వ తేదీన విజయ వాడ భవానిపురం నందు ఎన్టీఆర్ డిస్టిక్ ఓపెన్ చెస్ ఛాంపియన్షిప్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో స్థానిక కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు.అండర్ 8 విభాగమున టి తుషార అపోలో స్కూల్,అండర్10 విభాగమున మోహిబ్ అర్హమ్ కాకతీయ సీబీఎస్ఈ విద్యార్థులు పాల్గొని మొత్తం ఆరు రౌండ్లు ఆడి విజయం సాధించారు. ఈ పోటీలను విజయవాడ చెస్ సంగం అధ్యక్షుడు ఎండి పాషా కార్యదర్శి ఎం రాజీవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందనలు తెలియజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కాకతీయ అపోలో విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్స్ కార్తికేయ, సుష్మా,స్ఫూర్తి, ప్రిన్సిపల్ సత్యమూర్తి మరియు ప్రధానోపాధ్యాయులు రాఘవులు, ఉపాధ్యాయులు బృందం మరియు చెస్ కోచ్ త్రివేణి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## కోటి సంతకాల సేకరణ పత్రాలు అందజేత



**తిరువూరు,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** తిరువూరు కోటి సంతకాల సేకరణప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ తిరువూరు మండలం గానుగపాడు కొత్తూరు గ్రామం నందు కోటి సంతకాల సేకరణలో భాగంగా 500 పత్రాలపై సంతకాలు చేయించి తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ గారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు తాళ్లూరి నవీన్ గానుగపాడు కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం వీర వెంకటరెడ్డి శీలం నల్లారెడ్డి వేమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు

## ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి - డాక్టర్. లకిరెడ్డి హనిమిరెడ్డి

- మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్ )ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- 510 మంది రోగులకు వైద్య పరీక్షలు






**మైలవరం,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రవాసాంధ్రులు డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి వెల్లడించారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలోని జయమ్మ కంటి వైద్యశాలలో మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ (మోస్ట్ )ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లకిరెడ్డి హనిమిరెడ్డి, మోస్ట్ చైర్మన్ చనమోలు వరప్రసాద్,కాటంనేని వెంకటేశ్వరరావు, చలవాది మల్లికార్జునరావు లు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని అన్నారు.తీరికలేని పనుల్లోపడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, రోగాల బారిన పడకుండా మంచి ఆహారపు అలవాట్లు,కొంత సేపు వ్యాయామం చేయాలని సూచించారు. మంచి ఆరోగ్యం అనేది కేవలం వ్యాధి లేకపోవడం మాత్రమే కాదనీ,ఇది శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, మేధో, ఆధ్యాత్మిక ఆరోగ్యాల కలయిక అన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యుల సూచన మేరకు మందులు వాడి సంపూర్ణ ఆరోగ్యావంతులు కావాలని కోరారు.పూర్వ విద్యార్థులు కలిసి మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ను స్థాపించి సమాజానికి సేవ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ శిబిరంలో కంటి జబ్బులకు,ఎముకలు, సంబంధించి స్క్రీనింగ్ దంతాలకు, క్యాన్సర్ నిర్ధారణ కు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు అందించారు.ఈ శిభిరంలో 510 మంది రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 310 మంది,40 మంది కేట్రాక్ట్స్, 120మంది ఆర్థోపెడిక్,110 మంది డెంటల్,మరో 15 క్యాన్సర్ కు సంబందించిన పరీక్షలు చేయించు కున్నారు.జయమ్మ కంటి ఆసుపత్రి డాక్టర్.శ్రీనివాస్ వైద్య పరీక్షలు అందించారు.ఈ కార్యక్రమంలో మోస్ట్ సెక్రటరీ జూలకంటి ప్రసాద్,కోశాధికారి అమీర్ హంజా,జొన్నలగడ్డ అప్పారావు, వెంకటరెడ్డి, దునక వరప్రసాద్,లకిరెడ్డి పుల్లారెడ్డి, కోయ సుధా, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్, హైమ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అది తిరువూరు ఇది విస్సన్నపేట



**విస్సన్నపేట,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక తిరువూరు నియోజక వర్గంలో ఇటీవల జరిగిన మునిసిపల్ అధ్యక్ష మార్పు ఎన్నికలలో వైసిపి జెండాకు బదులు టిడిపి జెండా ఎగిరిన విషయం సర్వత్రా తెలిసిందే. 11వ తేదీన విస్సన్నపేట మండల ప్రజాపరిషత్తు నూతన అధ్యక్ష ఎన్నికలలో బొమ్మ తిరగబడే అవకాశం లేదని ఎవరు ఎన్నికైన వైసిపి గొడుగు కింద మాత్రమే ఉంటుందని తెలుస్తోంది. నూతన అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఎంపీటీసీలకు నోటీసులు జారీ అయ్యాయని పదవ తేదీన కొండ పర్వ కేంద్రంగా అందరు ఎంపీటీసీలు ఆ రాత్రి బస చేస్తారని 11వ తేదీ ఉదయం యధావిధిగా అందరూ కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది. మండలాధ్యక్ష పీఠంపై నలుగురికి ఆశ ఉన్న అధిష్టానం మాత్రం ఎంపీటీసీలు అత్యధికులు ఎవరికి తమ మద్దతు తెలిపితే వారికే మండల అధ్యక్ష పీఠంపై కూర్చుండ పెట్టేందుకు వైసిపి రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలతో జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సహాయ కార్యదర్శి భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, విస్సన్నపేట మండలం వైసిపి అధ్యక్షులు ఓలేటి దుర్గారావు ఏకీభవించినట్లు పలువురు అనుకుంటున్నారు. గతంలో ఎస్సీ జనరల్ సీట్ అయిన ఆనాడు మహిళలకు గౌరవం ఇచ్చే ఆలోచనతో ఆనాటి శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి పిల్లి మెర్సి వనజాక్షికి ఆనాడు ఎంపీపీ సింహాసనం పై ఎక్కించారని ఆమె రాజీనామాతో ఖాళీ అయిన ఎంపీపీ స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వపరంగా 11వ తేదీన ఆదేశాలు వెలవడటంతో రాబోయే గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీలకు వ్యక్తిగత స్వేచ్ఛ నిచ్చినట్లు కొందరు కార్యకర్తలు మాట్లాడకుంటున్నారు. గత మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో ప్రస్తుత అధికార టిడిపి నాడు పోటీ చేయకపోవడంతో అన్ని ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుపొందడం జరిగింది. ప్రస్తుతం ఇన్చార్జి ఎంపీపీగా 13 రోజులపాటు సేవలు అందిస్తున్న రెడ్డి వెంకట శ్రీనివాసరావు ఓటింగ్ ద్వారా గెలుపొందిన మండల అధ్యక్షుడుకి బాధ్యతలు అప్పజెప్పనున్నారని వైసీపీ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు ఒకే పిరియడ్ ఐదు సంవత్సరాలలో ఎంపీపీలుగా సేవలు అందించటం రికార్డు అని కోసమేరుపుగా చెప్పుకోవచ్చు.

## ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఎంపీపీ ఎన్నిక ఆర్డీవో మాధురి



**విస్సన్నపేట,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** విస్సన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య నిర్వహించనున్నట్లు ఆర్డీఓ మాధురి అధికారుల సమావేశంలో మీడియాకు తెలియజేశారు. ఎంపీటీసీలకు మండల ప్రజా పరిషత్తు నుండి ఐడి కార్డులు ఇస్తామని మీడియా సోదరులకు ఐ అండ్ పి ఆర్ డిపార్ట్మెంట్ నుండి ఇచ్చిన ఆదేశాల ప్రకారం అక్రిడేషన్ ఉన్నవారికి ఎంట్రీ పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 10,11,12 తేదీలలో 144 సెక్షన్ కార్యాలయ పరిసర ప్రాంతాలలో కిలోమీటర్ వరకు అమలులో ఉంటుందని చెప్పారు.విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు. జనరేటర్ సౌకర్యం కల్పించాలని సీసీ సీసీ కెమెరాలను బారికేడ్ లను ఏర్పాటు చేయాలని త్రాగునీరు బాటిల్ లను అందించాలని ఎంపీడీవో చిన్న రాట్నాలు కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ట్రైనీ ఎస్ఐ ఉమామహేశ్వరరెడ్డి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్

–25 లక్షల విలువగల 15 మోటార్ సైకిళ్ళు స్వాధీనం



**నందిగామ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** అంతరాష్ట్ర బైక్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న నందిగామ స్టేషన్ ఎస్ఐ లు మోహన్ రావు, సూర్యవంశీలను రూరల్ డిసిపి అభినందించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇటీవల నందిగామతో పాటు పలు ప్రాంతాలలో బుల్లెట్ దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుంటున్న దొంగలను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలుఅయి రాయల్ ఎన్ఫీల్డ్, యమహా, బజాజ్ డొమైనర్ పలు రకాల ఖరీదైన మోటర్ సైకిల్ లను దొంగతనం చేసి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను నందిగామ స్టేషన్ లో పలు కంప్లైంట్ లు నమోదు కావడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైవిఆర్ నాయుడు, ఏసీబీ తిలక్ ఆదేశాలతో ఎస్ఐలు మోహన్ రావు, సూర్యవంశీయులు ప్రత్యేక నాకాబంది నిర్వహించి వారిని అరెస్టు చేశారని వారి ద్వారా 25 లక్షల విలువైన 15 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని ఐదుగురు ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశ పెట్టడం జరిగినట్లు ఆయన తెలిపారు.చెడు అలవాట్లకు బానిసలైన యువకులు చిన్న వయసులోనే దొంగతనాలకు పాల్పడుతూ వారి యొక్క భవిష్యత్తును కోల్పోతున్నారని డిసిపి అన్నారు.ఇటువంటి చెడు వ్యసనాలు అలవాటైన యువకులు తప్పుడు మార్గాలు ఎంచుకుంటున్నారని అన్నారు.సమాజంలో చిన్న దొంగతనం జరిగినప్పుడు వారి పిల్లలను తల్లిదండ్రులు గట్టిగా మందరించని పక్షంలో వారి జీవితాలను నాశనం చేసుకునే అవకాశం వారే కల్పించినవారు అవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కు సేవా పురస్కారాలు




**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతంలో ఉన్న హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ ద్వారా వైద్య విద్య తదితర సేవలను అందించినందుకు గాను 2024బి25 సంవత్సరానికి సేవా పురస్కారాలను గవర్నర్ గద్దె శేషగిరి అందజేశారు. విజయవాడలోని అన్నే వారి కళ్యాణమండపంలో నిర్వహించిన స్పందన పురస్కారాల వేడుకలు లైన్స్ క్లబ్ సభ్యులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ ,అక్కినేని శ్రీనివాస పణీంద్ర, పూర్వపు అధ్యక్షుడు కల్లేపల్లి నారాయణరావు, కార్యదర్శి తమిరి రమేష్, ప్రస్తుత అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి , కోశాధికారి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ విభాగాలు సేవలందించినందుకు గాను ఈ అవార్డులు అందించినట్లు వారు వివరించారు. సేవా పురస్కారాలు అందుకున్న సభ్యులను పలువురు అభినందించారు.

## విద్యుత్ షాక్ బాధిత కుటుంబాలను ఆదుకున్న పెడన నియోజకవర్గం యాదవ సంఘం



**పెడన,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గం యాదవ సంఘం (వాట్స్ యాప్ గ్రూప్ )ఉదారత చూపింది. ఇటీవల ఉయ్యూరు పట్టణంలో నలుగురు యువకులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యారు.వీరిలో ఒక యువకుడు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి అవయవాలను కోల్పోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు గ్రూప్ అడ్మిన్ కొలుసు చందు యాదవ్ బాధితులకు సహాయ సహకారాన్ని అందించేందుకు వాట్సాప్ గ్రూపులో పిలుపునిచ్చారు. స్పందించిన సభ్యులు అతి తక్కువ సమయంలోనే 60 వేల రూపాయలను సమీకరించారు. ఈ మొత్తాన్ని కొంతమంది సంఘ నాయకులు ఆదివారం నాడు ఉయ్యూరు వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి 15 వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పల్లపోతు అంకరాజు

## సొంత నగదు సుమారు. రూ.20వేలతో మురుగు నీటి పారుదల కు తూరలు వేయించిన మంత్రి వర్యులు

- మాట ఇచ్చారంటే చేస్తారంతే ఆయనే మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి
- గౌడ వీధిలోని ప్రజల కళ్ళల్లో ఆనందం



**నూజివీడు/చాట్రాయి,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** మొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యుల కొలుసు పార్థసారథి చాట్రాయి మండలంలో చనుబండ గ్రామంలో పర్యటించగా గౌడ బజారులో కొంత మంది మంత్రివర్యులను కలిసి మా వీధిలో మురిగి నీరు వెళ్లడానికి దారిలేక నీరు నిల్వ ఉండి దుర్వాసనతో నానా ఇబ్బందులు పడుతున్నామని తూరలు కావాలని కోరగా త్వరలో అందజేస్తానని మాట ఇచ్చిన మంత్రి మాట ప్రకారం 48 గంటల్లో కావలసిన తూరలు తమ సొంత నగదు రూ.20వేలు వెచ్చించి గౌడ వీధిలో తూరలను తమ సిబ్బంది ద్వారా అందజేసారు.వాటిని అందుకున్న గౌడ సోదరులు తమ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యుల సిబ్బంది గణేష్ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు మధిర రోడ్ దయనీయ స్థితి

- ప్రజల ప్రాణాలు గాల్లో వేలాడుతున్నాయనే ఆవేదన





**తిరువూరు,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని భగత్సింగ్ కాలనీ దేవసముద్రం ఎదురుగా ఉన్న మధిర రోడ్–గంపలగూడెం ప్రధాన మార్గం ప్రస్తుతం తీవ్ర ప్రమాదానికి గురిచేస్తోంది. మోకాళ్ల లోతు గుంతలు, రోజురోజుకూ పెరుగుతున్న రహదారి దుస్థితి.. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డుపై దాదాపు ప్రతి రోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతోంది. రెండు చక్రాల వాహనదారులు, మహిళలు, చిన్నారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించినా సడన్గా వచ్చే గుంతల కారణంగా చక్రాలు జారి పడిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ, ఎన్నిసార్లు ప్రభుత్వం–స్థానిక అధికారులకు విన్నవించినా.. పరిస్థితి మార్చాలనే ఆసక్తి ఎవరూ చూపలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరువూరులో ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ ఎమ్మెల్యే మారినా.. రోడ్ల పరిస్థితి మాత్రం మారదన్న తీరుతో ఉంది అని మధిర రోడ్ వాసులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తమ సమస్య కనిపించడంలేదా? తమ ప్రాణాల విలువ లేకపోయిందా? అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల్లో పెరిగిన ఆగ్రహం కారణంగా ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే డిప్యూటీ సీఎం ని ప్రత్యక్షంగా కలుస్తామని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు, స్థానిక అధికారులు స్పందించి రోడ్డును సరిదిద్దుతారో లేదో చూడాలి. ప్రజలు రోడ్డు కోసం వేచి ఉన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణించకుండా చూడాలి అన్నది వారి మనోవేదన.

## ప్రధానమంత్రి ఉష నిధులు రూ.14 లక్షలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐసిటి ఎక్విప్మెంట్

**మైలవరం,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ సంయుక్తంగా ప్రధానమంత్రి ఉష నిధులు రూ.14 లక్షలతో ఐసిటి ఎక్విప్మెంట్ అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ (FAC) పురం శెట్టి రంగారావు సోమవారం ప్రకటనలో తెలిపారు.వీటిలో లేటెస్ట్ టెక్నాలజీ తో కూడిన 4 ఇంటర్ ఆక్టివ్ బోర్డ్స్, రూ. 2 లక్షలతో ఆఫీసుకు జిరాక్స్ మిషన్, 1.5 కెవి యుపిఎస్ లు–2, 1కెవి యు పి ఎస్ లు–3, హెచ్ పి కలర్ ప్రింటర్స్–2 ఇచ్చినట్లు వెల్లడించారు.ఇవి భవిష్యత్ లో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఇంటరాక్టివ్ బోర్డ్స్ విద్యార్థులకు నూతన అధ్యాయాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అవి రానున్న రోజుల్లో యువత వివిధ రకాలైన సబ్జెక్టు సులభం గా నేర్చుకోవడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సహాయాన్ని అందించిన సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## సహకార సంఘ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీల ధర్నా




**విస్సన్నపేట,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విస్సన్నపేట మండల స్థాయిలో సహకార సంఘ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. తమ దీర్ఘకాల సమస్యల సాధన కొరకు రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యాచరణ నిర్వహిస్తున్నమని చెప్పారు.

# ఎడిటోరియల్

## కడప మేయర్ ఎన్నిక... జగన్ కి కొత్త సవాల్

: వైసీపీ అధినేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మరో ఎన్నిక మారనుంది అదే కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక. కడప మేయర్ ఎన్నిక కోసం ఎన్నికల సంఘం అయితే నోటిఫికేషన్ ని తాజాగా జారీ చేసింది. ఈ నెల 11న ముహూర్తంగా నిర్ణయించింది. ఆ రోజున జరిగే ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక జరుగుతుంది అని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. ఇక అవినీతి ఆరోపణలు నేపథ్యంలో వైసీపీ తరఫున ఎన్నిక అయిన మేయర్ సురేష్ బాబుని తొలగించారు. దాంతో కొత్త మేయర్ ఎన్నిక అనివార్యంగా మారింది అని అంటున్నారు. కొత్త మేయర్ గా ఎవరు ఎన్నిక అయినా పదవీ కాలం కేవలం అయిదు నెలలు మాత్రమే ఉంది. అయినా సరే కడప గడపలో మేయర్ పీఠాన్ని దక్కించుకుని వైసీపీకి గట్టి ఝలక్ ఇవ్వాలని టీడీపీ రెడీ అవుతోంది అని అంటున్నారు. ఇక చూస్తే కనుక రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కొత్త మేయర్ ఎన్నిక కోసం తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు. దాంతో జగన్ సొంత ఇలాకాలో సరికొత్త రాజకీయ వేడి రాజుకుంది అని చెప్పాల్సి ఉంది. ఇక కడప కార్పోరేషన్ లో బలాబలాలు చూస్తే కనుక మొత్తం 50 వార్డులకు గానూ వైసీపీకి 48, టీడీపీకి ఒకటి, జనసేనకు ఒకటి బలం ఉంది. అయితే ఎన్నికల తరువాత ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొందరు కార్పోరేటర్లు కూటమిలో చేరిపోయారు అని అంటున్నారు. దీంతో బలాలలో కొంత మార్పు వచ్చింది. సురేష్ బాబు ని దించేసి కూటమి తరఫున టీడీపీ మేయర్ ని గెలిపించుకోవాలి అంటే 26 మంది సభ్యుల బలం ఉండాలి. అయితే కడప చుట్టుపక్కల ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఎక్స్ అఫీషియో మెంబర్స్ తో పాటు వైసీపీ నుంచి వచ్చే కార్పోరేటర్ల మీద కూటమి ధీంగా ఉందని అంటున్నారు. ఏలాగైనా కడప మేయర్ పదవిని వైసీపీకి దక్కకుండా చేసి టీడీపీ గెలవాలని చూస్తోంది అని అంటున్నారు. : ఇదిలా ఉంటే సురేష్ బాబుని మేయర్ గా తొలగించిన నేపథ్యంలో కడపలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా కొత్త మేయర్ ఎన్నిక అనివార్యం అని అంటున్నారు. ప్రస్తుతానికి చూస్తే సురేష్ బాబు స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు. కానీ పూర్తి కాలం మేయర్ ఉంటేనే కడప నగరం అభివృద్ధి చెందుతుందనే ఈ ఎన్నికలు జరుపుతున్నారు. సురేష్ బాబు పిటిషన్ : తనను అకారణంగా మేయర్ పదవి నుంచి తొలగించారని పేర్కొంటూ ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు తాజాగా హైకోర్టును ఆశ్రయించారు.

## ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన...



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 8( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని శివా పురం గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ జరపడం జరిగినది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయం లో వ్యవసాయ కళాశాల, బాపట్ల కు చెందిన గ్రామీణ వ్యవసాయ పని అవగాహన కార్యక్రమం కు చెందిన వ్యవసాయ విద్యార్థులు సోమవారం గ్రామంలోని ఎన్టీఆర్ సర్కిల్ మొదలుకొని కమ్యూనిటీ హాలు ఆర్బికే గ్రామ సచివాలయం మరియు వివిధ వీధులలో ప్లే కార్డులు పట్టుకుని ప్లాస్టిక్ నిర్మూలనపై నినాదిస్తూ ప్రదర్శనగా ర్యాలీని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రాథమిక పాఠశాల చిన్నారులు బోధన సిబ్బంది ఎన్ఎస్ఎస్ అధికారులు మరియు గ్రామస్తులు మానవహారం గా ఏర్పడి ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు...

## శాఖధిపతులు స్వయంగా ప్రజల ఫిర్యాదులను పరిశీలించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలకు శాశ్వతమైన పరిష్కారాలు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ప్రధాన కార్యాలయం తో పాటు జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గతవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన దరఖాస్తులపై సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్ లో స్వీకరించిన ఫిర్యాదులను, అధికారులు పరిష్కరించిన తీరును సమీక్షించారు. ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలని, ప్రజలకు పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్లించకూడదని అధికారులను హెచ్చరించారు. శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కమిషనర్ అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 25 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 4, ఇంజనీరింగ్ 10, రెవిన్యూ 3, పబ్లిక్ హెల్త్ 2, హార్టికల్చర్ 1, పి ఓ (యుసిడి) 1,ఎస్టేట్ 3, హౌసింగ్ మాపింగ్ 1 మొత్తం కలిపి 25 ఫిర్యాదులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, బయోలజీస్ట్ కామేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆక్రమణలకు ఐదు రోజుల పాటుగా విరామం ఇవ్వండి

**భవానీల దీక్షా విరమణ,గిరిప్రదక్షణకు సహకరించండి**

***రోడ్లు వెంట అడుగడుగునా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు***







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీల దీక్షలు విరమణ కు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది భవానీ లు విజయవాడకు రానున్న దరిమిలా రాష్ట్ర అధికార యంత్రాంగం సర్వం సిద్ధమైంది. ఐతే మిగతా శాఖలు వేరు ట్రాఫిక్ విభాగం వేరు. పైగా బెజవాడలో అక్రమ ఆక్రమణలు ట్రాఫిక్ పోలీసులు నిత్యం సవాళ్ళని ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నెల ఐదు రోజుల పాటుగా భవానీల రద్దీ ఎక్కువగా ఉంటుందని పోలీసులు అంచనా.... అందుకే ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఇంద్రకీలాద్రి చుట్టూ సుమారు ఎనిమిది కిలో మీటర్ల మేర రోడ్లుపై ఎలాంటి ఆక్రమణలకు తావివ్వకుండా చూడాల్సిందే..... అందుకే సోమవారం ఉదయం వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పీ రామచంద్రరావు ఆదేశాలు మేరకు భావానిపురం సెక్టార్ ఇంచార్జి ట్రాఫిక్ సి ఐ కే కృష్ణ బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. విద్యాధర పురం ప్రాంతాల్లో, కుమ్మరి పాలెం సెంటర్ నుండి నాలుగు స్తంభాలు సెంటర్, చెరువు సెంటర్, సితార సెంటర్, తదితర ప్రాంతాల్లో ఉన్న కొబ్బరి బొండాలు,ఫ్రూట్స్, చెరుకు రసాలు,పానీ పూరీ, పునుగులు బజ్జీలు బండ్లు, తదితర హకార్సుకి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ ఐదు రోజుల పాటుగా ట్రాఫిక్ పోలీసులకు,భవానీ లకు సహకారాన్ని అందించాలని హెచ్చరిక తో కూడిన విజ్ఞప్తి చేశారు. వీరితో పాటుగా దారెంట ఉన్న ఆటో స్టాండుల డ్రైవర్లు,యూనియన్ నాయకులక్కూడా కౌన్సెలింగ్ ఇచ్చారు. అడ్డగోలుగా ఆటోలు నిలపోద్దని, బస్ స్టాప్ వద్ద ఆటోలు ఆపోద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన కు పాల్పడ్డారో సహించేది లేదని హెచ్చరించారు.

## కాలుష్య నియంత్రణ ఒక చెట్ల పెంపకంతోనే సాధ్యం

***ఫల, పుష్ప ప్రదర్శన ను సందర్శించిన ఎంపి సతీమణి కేశినేని జానకి లక్ష్మీ***








**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానవన శాఖ సహకారంతో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన-2025 ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆదివారం సందర్శించారు . కేశినేని జానకి లక్ష్మి కు సంస్థ నిర్వాహకులు స్వాగతం పలికారు. అలాగే ఈ ప్రదర్శనల శాలలో నిర్వహించిన గ్రాండ్ పెరెంట్స్ అండ్ చిల్డ్రన్స్ ఫ్యాషన్ షోను ఆసక్తిగా తిలకించారు. నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో పండించిన పూలు, పండ్లు, కూరగాయల స్టాల్స్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన శాలలో అందుబాటులో వున్న దేశీయ, అంతర్జాతీయ పూలమొక్కలు, పలు రకాల పండ్ల మొక్కలు, గార్డెన్ అలంకరణ వస్తువులు,, ఆర్గానిక్ ఎరువులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు గురించి రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు జానకి లక్ష్మికి వివరించారు. అనంతరం కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ. సమాజంలో మొక్కలు పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కాలుష్య నియంత్రణ ఒక చెట్ల పెంపకంతోనే సాధ్యమన్నారు. విద్యార్థులకి చిన్నతనం నుంచే నేచురల్ ఫార్మింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రోజ్ సోసైటీ కి తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి సెక్రటరీ జి.లక్ష్మీ, ఇన్చార్జ్ పద్మప్రియ, మీడియా కో-ఆర్డినేటర్ అబ్బూరి రత్న లక్ష్మీ, రోజ్ కమిటీ సభ్యులు అట్లూరి సుమ, లక్ష్మీ తులసీ, సీతామహాలక్ష్మీ, ఉమా, ఛాయ, శుభ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వి ఎమ్ సి అధికారులూ ఇక్కడ డ్రైనేజీ ఉండాలి కాస్త ఆచూకీ చెప్పరూ

- **పాతబస్తీలో ఆక్రమణ చెరలో అదృశ్యం అవుతున్న డ్రైనేజీలు**
- **లంచాలు మురుగులో డ్రైనేజీ వ్యవస్థ నిమజ్జనం**

**(యేమినేని వెంకట రమణ)**




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో 37 వ డివిజనులో డ్రైనేజీ వ్యవస్థ అదృశ్యం అవుతోంది. కొందరు వి ఎమ్ సి సిబ్బంది లంచాలు మురుగులో డ్రైనేజీ వ్యవస్థ ని నిమజ్జనం చేసేశారు అనడానికి పాతబస్తీలో సందు గొందుల్లో అదృశ్యం అవుతున్న మురుగు కాలువలే ప్రత్యక్ష సాక్ష్యాలు. ఇంటిముందు పెట్టిన కారు మాయం....ఇంటిముందు ఉంచిన మోటారు సైకిల్, సైకిళ్ళు మాయమైతే పోలీసులను ఆశ్రయించడం వారు వెతికి..వెతికి వాటిని రికవరీ చేయడం జరుగుతుంది. అంతేగాకుండా ఇంట్లో డబ్బులు, బంగారు ఆభరణాలు దొంగలు దోచుకున్న సంఘటన చోటు చేసుకున్నా...... వాటినీ రికవరీ చేయడానికి పోలీసు వ్యవస్థ ఉంది. కానీ అదృశ్యమైన మురుగు కాలువలు ఎక్కడున్నాయో అందరికీ తెలిసినా వాటి ఆచూకీ వెలికి తీసేందుకు ఎవ్వరూ ముందుకు రావడంలేదంటే అవినీతి మురుగు కాలువ లోతు ఎంతో ఇట్టే చెప్పొచ్చు. పాతబస్తీలో బహిరంగ మార్కెట్లో భూమి ధర చుక్కల్లో ఉంది. ప్రధాన రోడ్డు పక్కన గజం 5 నుండి 6 లక్షలు పలుకుతోంది. షాపు యజమానులు తమ తమ షాపుల ముందున్న డ్రైనేజీ ని ఆక్రమించి మెట్లు నిర్మిస్తున్న తీరుపై ఎవ్వరూ నోరు మెదపడంలేదు. షాపు ముందు సుమారు 5 గజాలు మురుగు కాలువ ఆక్రమణలు జరిగినా రూ 25 లక్షలు విలువైన ప్రభుత్వం సొమ్ము వారి సొంతం ఐనట్టే....ఉదాహరణకు బాలాజీ స్వీట్స్ సెంటర్ లో ఉన్న గతంలో రమణయ్య కూల్ డ్రిక్స్ షాపు నేడు రూపాంతరం చెందింది. ఎలెక్ట్రికల్ షాపు వెలిసింది. అక్కడ డ్రైనేజీ అదృశ్యం అయ్యింది. అదే ప్రాంతంలో ఇటీవలే నిర్మించిన ఓ పెద్ద భవనంలో ప్రైవేటు బ్యాంకు నిర్వహిస్తున్నారు. అక్కడా డ్రైనేజీ కనిపించకుండా పోయింది. అస్సలు ఆప్రాంతంలో ఎక్కడా డ్రైనేజీ ఆచూకీ మచ్చుకైనా కానరాని విధంగా అడ్డగోలుగా నిర్మాణాలు జరిగాయి. ఇంత జరిగినా వి ఎమ్ సి సిబ్బంది ఎవ్వరూ నోరెత్తలేదంటే....లంచాల నోట్ల కట్టలతో వారి వారి నోర్లు మూసేశారనేది స్పష్టం అవుతోంది. అందుకే స్థానికులు కోరుతున్నదొక్కటే ...చోరీ సొత్తును పోలీసులు రికవరీ చేసినట్టే.... ఇక్కడ అదృశ్యం ఐన మురుగు కాలువలు వెలికి తీసి కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకూ తమ నిజాయితీ నిరూపించాలి. తెల్లారితే రోడ్డుపై అలుపెరుగని తీరులో నగరం మొత్తం తిరుగుతున్న వి ఎమ్ సీ కమిషనర్ ని 37 వ డివిజనులో పర్యటించకుండా సిబ్బంది పక్కదారి పట్టిస్తున్నారనే అనుమానం కలుగుతోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయనే గనుక ఒక్కసారిగా ఈ ప్రాంతంలో పర్యటిస్తే ఈ బండారం మొత్తం బయట పడుతోంది.......

## ఇంద్రకీలాద్రి దుర్గ గుడిలో భవానీ దీక్ష ఏర్పాట్లపై అధికారుల తనిఖీ



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8,(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జరగబోయే భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారి కావూరి చైతన్య సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, ప్రత్యేక శ్రేణి డిప్యూటీ కలెక్టర్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ చేసిన ముఖ్య అంశాల్లోఆటో క్యాడ్ ప్లాన్‌లు భవానీ దీక్షల కోసం రూపొందించిన ఆటో క్యాడ్ ప్లాన్‌లను పరిశీలించి, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లపై సూచనలు చేశారు. హెూమ గుండాలు ఇరుముడి సమర్పించే భక్తుల కోసం ఏర్పాటు చేయు హెూమ గుండాల ప్రాంతాన్ని పరిశీలించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించారు. అన్నదానం భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదం అందించే ప్రదేశాన్ని, వసతులను తనిఖీ చేశారు. లడ్డూ పోటు లడ్డూ ప్రసాదం తయారీ, పంపిణీ కేంద్రాలను పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆలయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భవానీ దీక్షల విరమణకు వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భవానీ దీక్షా విరమణకు సర్వం సిద్ధం

**నూతన లడ్డూ ప్రసాదం పోటు ప్రారంభం**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలా ద్రిపై దుర్గమ్మ భక్తులకు పవిత్రమైన భవానీ దీక్షా విరమణ మహెూత్సవాలను పురస్కరించుకుని, లడ్డూ ప్రసాదం పోటు తయారీకి ఉద్దేశించిన నూతన ప్రసాదం సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ , ప్రత్యేక శ్రేణి డిప్యూటీ కలెక్టర్ సమక్షంలో, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వంటశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు వి. శివ ప్రసాద్ మరియు అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవానీ భక్తులకు నాణ్యమైన, రుచికరమైన లడ్డూ ప్రసాదాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నూతన ఏర్పాట్లు చేసినట్లుఅధికారులుతెలిపారు. భవానీ దీక్షా విరమణ సమయంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు నిరంతరం ప్రసాదం పంపిణీ చేయడానికి వీలుగా లడ్డూ ప్రసాదం పోటు తయారీ కేంద్రమును సిద్ధం చేశారు.

## సీనియార్టీకి సిన్సియార్టీకి పెద్దపీట వేసిన బీజేపీ అధిష్టానం

**ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బలివాడ శివకుమార్ పట్నాయక్ నియామకం**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు బలివాడ శివకుమార్ పట్నాయక్ కి సోమవారం నియామక పత్రం అందజేశారు. మూడు దశాబ్దాలుగా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్విరామ కృషి చేసిన బలివాడ కి అధిష్టానం పెద్దపీట వేసిందని ఆయన సన్నిహితులు హితులు హర్షం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతూ ఎన్నో ఒత్తిళ్లు వచ్చినా పార్టీ జెండా వీడకుండా కరుడ కట్టిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా పని చేసుకుంటూ వెళ్తూ ఎంతో మంది పార్టీ చేర్పించడం జరిగిందని ఆయన వర్గీయులు తెలిపారు. 30 సంవత్సరాల నుండి పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఈరోజు తనకు ఈ అవకాశం కల్పించినటువంటి రాష్ట్ర పార్టీకి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి ప్రధాన కార్యదర్శి మధుకర్ జి కి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ కి అడ్డూరి శ్రీరామ్ కి ఎమ్మెల్యే సుజనా చౌదరి కి పట్నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో ఇంకా బీసీలను ఒక తాటి మీద తీసుకొచ్చి పార్టీకి ప్రతిష్ట పెంచే విధంగా పనిచేస్తానని తనకు ఇచ్చిన బాధ్యతని సక్రమంగా నిర్వహిస్తానని రాష్ట్రంలో పార్టీని బీసీలు బలోపేతం చేసే విధంగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా బలివాడ శివకుమార్ పట్నాయక్ అన్నారు.

## సినీ నిర్మాత చలసాని రామబ్రహ్మం చౌదరి దశదిన కర్మ కార్యక్రమం

**నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ సినీ నిర్మాత చలసాని రామబ్రహ్మం చౌదరి దశదిన కర్మ కార్యక్రమం పామర్రు నియోజకవర్గం పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలోని వారి నివాసం వద్ద ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా హాజరయ్యారు. వీరంతా నిర్మాత చలసాని రామబ్రహ్మం చౌదరి చిత్ర పటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. చలసాని రామబ్రహ్మం చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. చలసాని రామబ్రహ్మం చౌదరి భార్య చలసాని శ్రీదేవి, కుమార్తె శ్రేయ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు వారికి ధైర్యం చెప్పి సాంత్వన అందించారు. రామబ్రహ్మం చౌదరి కి కళలపై ఉన్న అంకితభావం, ఆయన మానవత్వం ఎప్పటికీ జ్ఞాపకాలలో నిలిచిపోతాయని స్మరించుకున్నారు.

# తెలుగుదేశం వర్సెస్ భారతీయ జనతా పార్టీ.

## విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేయడంతో భగ్గుమన్న విభేదాలు.

**మచిలీపట్నం డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో సోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కూటమి ప్రభుత్వం లో పొత్తు పార్టీలైన తెలుగుదేశం, బిజెపి పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. నగరంలో ఒకటో డివిజన్ హౌసింగ్ బోర్డ్ రింగ్ వద్ద భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని బిజెపి నాయకులు ప్రతిష్టించటం కోసం సన్నహాలు చేయడంతో తెలుగుదేశం, బిజెపి పార్టీల మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. విగ్రహ ప్రతిష్టను ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీకి చెందినాయకులు అడ్డుకున్నారు. ఈ సంఘటన సాకుగా ఇరు పార్టీలకు చెందిన నాయకులు రోడ్డెక్కారు. డిసెంబర్ 24న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందరేగా విగ్రహ ప్రతిష్ట ను న్యూ హౌసింగ్ బోర్డ్ రింగు వద్ద ఏర్పాటు చేయాలని భావించి కొంతమంది బిజెపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ఏర్పాటును తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాసంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. విగ్రహ ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు కోరగా, దీనిని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యతిరేకించారు. ఈ విషయంపై ఇరు పార్టీలకు చెందిన నాయకులు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. మచిలీపట్నం నగరం ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వంతో జతకట్టిన పార్టీల మధ్య విభేదాలు తలెత్తడం



సర్వసాధారణంగా మారింది. తెలుగుదేశం , జనసేన పార్టీల మధ్య నగరంలో అక్కడక్కడ విభేదాలు తలెత్తుతూనే ఉన్నాయి. అదేవిధంగా తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకుల మధ్య కూడా విభేదాలు తలెత్తడంతో స్థానిక కూటమి ప్రభుత్వంపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట కు సంబంధించి ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది . సరైన సమయంలో పోలీసులు కలుగజేసుకోవడంతో గొడవ కాస్తంత సద్దుమణిగింది. హౌసింగ్ బోర్డ్ రింగులో తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలుగుదేశం వర్గీయులు, అలానే బిజెపి నాయకులు అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ప్రతిష్టించాలని పోటీ పడ్డారు. బిజెపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హౌసింగ్ బోర్డ్ రింగు వద్దకు చేరుకొని పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందరేగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలోనే హౌసింగ్ బోర్డ్ రింగ్లో ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేసినట్లు తెలిపారు. అయితే బిజెపి నాయకులు దీనిని వ్యతిరేకించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేస్తే సరిపోదని ఆ తీర్మానాన్ని ఆమోదించాల్సిన అవసరం ఉందని 2019లో స్థానిక సంస్థల ఎన్నికలలో మున్సిపాలిటీ కౌన్సిల్ రద్ద కావడంతో ఆమోదం పొందని పాత తీర్మానాలు వీగిపోయాయని వాపోతున్నారు. ఏది ఏమైనా కూటమి పొత్తు పార్టీలైన బిజెపి ,తెలుగుదేశం పార్టీ నాయకులు సమన్వయం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విగ్రహ ఏర్పాటు కోసం పోటీపడి ఘర్షణకు దిగితే కూటమి ప్రభుత్వం పొత్తు రాష్ట్రస్థాయిలో కేంద్ర స్థాయిలో బిజెపి ,తెలుగుదేశం పార్టీల మధ్య సత్సంబంధాలు దెబ్బతింటాయని రాజకీయ నిపుణులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై రాష్ట్రస్థాయి కూటమి నాయకులు కలగజేసుకొని ఇరు పార్టీల మధ్య సయోధ్యను కుదిర్చే విధంగా సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా స్థానికులు కూటమి ప్రభుత్వం పొత్తు పార్టీలైన తెలుగుదేశం, బిజెపి నాయకుల వాగ్వాదం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. 18 నెలల పాలనలో ఇరు పార్టీల మధ్య విభేదాలు తలెత్తడం కూటమి ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం ,బిజెపి పార్టీకి చెందిన నాయకులు విగ్రహాల కోసం కొట్టుకోకుండా ఇరు పార్టీలు నగర అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అనాధ బాలలకు ఆరోగ్య కార్డులు అందించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనాధ పిల్లలకు ఆరోగ్య పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్టీఆర్ వైద్య సేవల అమృత ఆరోగ్య పథకం కింద 17 అనాథ ఆశ్రమాలకు చెందిన 82 మంది అనాథ పిల్లలకు జిల్లా కలెక్టర్ ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మంజూరు చేసిన ఈ ఆరోగ్య కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుల మాదిరిగానే అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా వైద్య చికిత్సలు పొందవచ్చున్నారు. ఈ కార్డులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి పలువురు అనాధ పిల్లలు పాల్గొన్నారు.

## 48 ఏళ్ల మాల ధారణ చేసిన గురు స్వామి వివేకానందకు ఘన సత్కారం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి డిసెంబర్ 8 (వార్తా ప్రభ)**, ఏలూరు జిల్లా, కైకలూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు ఈరోజు మధ్యాహ్నం పేటేటి వివేకానంద (గురు స్వామి) ఆహ్వానం మేరకు కలిదిండి మండలం గురవాయిపాలెం లక్ష్మీదేవి అమ్మవారి గుడి వద్ద నిర్వహించిన సర్వ మాలదారుల అన్న సమారాధన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి, పేటేటి వివేకానంద 48 సంవత్సరాలుగా నిరంతర మాలాధరణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని ఆయనను దుస్సాలువ తో సత్కరించారు. కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా, విశిష్టంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి కూసంపూడి కనకదుర్గా రాణి (బుజ్జమ్మ), జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి వడుపు రామారావు, జిల్లా పంచాయతీరాజ్ విభాగ ఉపాధ్యక్షులు పడవల శ్రీనివాస్ (శ్రీను), జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ ఉపాధ్యక్షుడు గోదావరి సత్యనారాయణ, నిలపాల వెంకటేశ్వరరావు, చిట్టూరి బుజ్జి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు పాము రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోసిన కొండ, మారుబోయిన విష్ణు, మద్దా రాణి, మంగిన భాస్కర్, వలవల గంగరాజు, గణ, చిట్టూరి శేషనారాయణ, చిట్టూరి సత్యానందం, చిట్టూరి రమేష్, పెటేటి ఆదినారాయణ, కొట్టు రాంబాబు, చిట్టూరి బాలకృష్ణ, పత్తి శీను, చలమల శెట్టి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూఫీ సేవా సదన్ సేవలు అభినందనీయం

**కొండపల్లి మున్సిపల్ఐ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** సూఫీ సేవా సదన్ పేద ప్రజలకు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. సూఫీ సేవా సదన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూఫీ సేవా సదన్ ఆధ్వర్యంలో 20 సంవత్సరాలుగా పేదవాళ్లకు సేవలు అందించడం ప్రశంసనీయమని,ఇలాంటి సంస్థను నిర్వహిస్తున్న సూఫీ సేవా సదన్ చైర్మన్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ ను అభినందించారు. చిట్టిబాబు శాలువాతో సత్కరించి మేమంటూ అందజేశారు ఫైజాన్. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన షేక్ మహబూబ్ సుభాని ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైలవరం పట్టణ అధ్యక్షులు జె గోపాల్ స్వామి, షేక్ మొహమ్మద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంటికి డస్ట్ బిన్ల పంపిణీ..

**పైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి ,ఎన్టీఆర్ జిల్లా,తెలుగు యువత ఉపాధ్యక్షులు.**

**రెడ్డిగూడెం డిసెంబర్ 8(వార్తాప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిప్రతిరోజు ఇంటింటా చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడిచెత్త, పొడి చెత్తనువేరుచేసి ఇచ్చే విధంగా రెడ్డిగూడెం గ్రామ ప్రజలకు డస్ట్ బిన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ,స్వఛ్ గ్రామం నిర్మించటం అంటే కేవలం రోడ్లు ఊడిస్తే సరిపోదనీ,చెత్తను సరైన పద్ధతిలో నిర్వహించటం అత్యంత ప్రధానమైన బాధ్యతనీ,ఈ బాధ్యతను గ్రామపంచాయతీ సిబ్బంది పంచె పచ్చ-నీలి రంగు డస్ట్ బిన్లతో వేరు చేసుకోవచ్చునీ,తడి చెత్తను పచ్చబిన్ లో వేస్తే అది మన వ్యవసాయానికి సేంద్రియ ఎరువుగా మారుతుందనీ,పొడి చెత్తనునీలిరంగు దీనిలో వేస్తే అది పునర్వినియోగానికి వెళు తుందనీ,మనం పరిశుభ్రంగా ఉంటేనే మన పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలుగుతామనీ అన్నారు,అందుకే చెత్తను వేరు చేయటం మన హక్కు కాదుమన బాధ్యతనీ,ఈ కార్యక్రమానికి గ్రామస్తులు సమగ్రంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలోరెడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి రాణి,గ్రామ పంచాయతీ సెక్రెటరీసగ్గుర్తి. రామారావు,గ్రామపంచాయతీ ఉప సర్పంచ్,కొండపల్లి బాబు, కోటేశ్వరరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,చాట్ల. చందాక్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు విరాళాల అందించాలి-జిల్లా కలెక్టరు

**మచిలీపట్నం డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు విరాళాల రూపంలో సహాయం అందించేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కే కళ్యాణి వీణ ఆధ్వర్యంలో మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్సిసి క్యాడేట్లు జిల్లా కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దుల్లో ఎంతో శ్రమకోర్చి సైనికులు పోరాడుతున్నారని, వారి త్యాగం వలన వలన మనమంతా సురక్షితంగా ఉండగలుగుతున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు తమ వంతు ఆర్థిక సహాయం అందించి సైనిక సంక్షేమ కుటుంబాలను ఆదుకోవాలన్నారుఅనంతరం మీకోసం సమావేశం మందిరంలో స్టికర్లను ఆవిష్కరించి జిల్లా అధికారులు సిబ్బంది అందరికీ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్టిక్కరింగ్ చేయించారు. జిల్లా కలెక్టర్ తోపాటు సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్జిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి జిల్లా అధికారులు వారికి



తోచిన విరాళాలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు ఈశ్వరరావు మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘాల సభ్యులు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

## కలిదిండి సహకార కేంద్ర బ్యాంకులో ఉద్యోగుల ధర్నా, డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆందోళన




**కలిదిండి డిసెంబర్ 8 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి మండలంలో ఉన్న కలిదిండి బ్రాంచ్ సహకార కేంద్ర బ్యాంకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. బ్యాంకు పనులను నిలిపివేసి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఉద్యోగులు జీవో నంబర్ 36ను తక్షణం అమలు చేయడంతో పాటు 2019, 2024 సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ వేతన సవరణలను వెంటనే చేయాలని, ఆ వరకూ మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఆరోగ్య భీమా కింద కనీసం ఐదు లక్షల రూపాయల బీమా కల్పించడంతో పాటు ఉద్యోగి సేవలో ఉన్నప్పుడే మరణిస్తే వారి కుటుంబానికి భరోసా కల్పించేందుకు ఇరవై లక్షల రూపాయల టర్మ్ బీమా పాలసీ తప్పనిసరి చేయాలని సూచించారు. 2019 తర్వాత చేరిన వారందరికీ శాశ్వత ఉద్యోగ హోదా కల్పించి, వారికి సిబ్బంది విధానాలు అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అనేక సంఘాలలో ఉద్యోగులకు జీతాలపైనా “డ్యూటీ పద్ధతి” పేరుతో జరుగుతున్న నియంత్రణలను రద్దు చేయాలని కోరారు. సహకార సంఘాలు చెల్లించిన షేరు ధనంపై కనీసం ఆరు శాతం డివిడెండ్ ఇవ్వాలని, గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డివిడెండ్లు వెంటనే చెల్లించాలని వారు తెలిపారు. సిబ్బంది బదిలీలకు తమకు వ్యతిరేకం లేదని, అయితే ఈ బదిలీలు జిల్లా స్థాయి సిబ్బంది సమాఖ్య%-%ఆప్కాబ్%-%జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు%-%ప్రాథమిక రైతు సేవా సంఘాల సమన్వయంతో నిరవధికంగా కొనసాగాలని సూచించారు. ఉద్యోగుల జీతభత్యాలు “చెల్లింపు సామర్థ్యం” అనే నిబంధనలకు అతీతంగా జిల్లా స్థాయి సిబ్బంది సమాఖ్య ద్వారా చెల్లించాలని కోరారు. సహాయక కార్యదర్శి పదవులకు మాత్రమే జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ద్వారా నియామకాలు జరగాలని ఉద్యోగులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఈ నిరసన కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు, సంఘ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లు నెరవేర్చేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.

## బీసీ అధికారులపై చేసిన వ్యాఖ్యలకు జగన్ క్షమాపణ చెప్పాలని బి.ఎస్.ఎస్.ఆర్ డిమాండ్.



**మండవల్లి డిసెంబర్ 8 (వార్తా ప్రభ)** బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాధికారులు కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ పి. కృష్ణయ్య, సీనియర్ ఐపీఎస్ అధికారి జి. గోపీనాథ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీసాయి. ఈ వ్యాఖ్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బి.ఎస్.ఎస్.ఆర్) సోమవారం తీవ్ర ప్రతిస్పందన వ్యక్తం చేశారు. ఓ ప్రకటనలో మాట్లాడుతూ, మాజీ ఐఏఎస్ అధికారి, బీసీ వర్గానికి చెందిన కృష్ణయ్య యాదవ్, అలాగే ఐపీఎస్ అధికారి గోపీనాథ్ జెట్టిపై జగన్ అనుచిత రీతిలో మాట్లాడటం అంగీకారయోగ్యం కాదని విమర్శించారు. ఉన్నతాధికారులను “వాడు వీడు” అంటూ సంబోధించడం ఎంతవరకు సమంజసమో జగన్ సమాధానం చెప్పాలన్నారు. జగన్ వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని యాదవులపై జరిగిన అవమానానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బి.ఎస్.ఎస్.ఆర్ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో బీసీ సంఘాలు పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తాయని హెచ్చరించారు.

## కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో దాతృత్వం చాటుకున్న వడ్లమూడి



**కనిగిరి డిసెంబర్ 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీనర సాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి శేషయ్య (46) ఇటీవల గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో మరణించారు. శేషయ్య సతీమణి గొల్లపల్లి



ఎలిశమ్మ రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎలిశమ్మ భర్త గొల్లపల్లి శేషయ్య గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో వారి కుటుంబానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో విఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు 50 వేల రూపాయల నగదును ఎలిశమ్మ కు వడ్లమూడి నాగేంద్రబాబు సన్నిహితులు , వడ్లమూడి ప్రతినిధి మన్నెం వెంకటస్వామి,సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసాపురం టిడిపి నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, విఎన్ఆర్ మేనేజర్లు సయ్యద్ బాబు, ఈర్ల ఏడుకొండలు, మోపాడు టిడిపి నాయకులు యరశింగ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ తో వాగ్వాదం.



**మచిలీపట్నం డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో సోమవారం బంటుమిల్లి మండలం జయపురం గ్రామానికి చెందిన సబ్బిశెట్టి పద్మావతి ,సబ్బిశెట్టి వెంకట మదన్ కుమార్ లు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యపై ఫిర్యాదు చేయడానికి వచ్చారు. అయితే బాధితుల చెరువు సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చిన మదన్ కుమార్ తన దుడుకుతనంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పొలం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆవేశంతో అరుస్తూ ఊగిపోయాడు. అధికారులు చెప్పిన వినకుండా వాగ్వాదం కు దిగడం ఒక్కసారిగా అక్కడున్న అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ తో వాగ్వాదం చేస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. నిమిషాల ప్రకారం సమస్యను పరిష్కరించాలని బాధితుడు చెప్పడం తీవ్ర విమర్శలకు గురైంది. కలెక్టర్ విధులకు ఆటంకం కలిగించిన పోలీసులు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని తెలుస్తోంది. దీనిని ఆసరాగా తీసుకొని మీకోసం కార్యక్రమం కు వచ్చే మరి కొంతమంది అధికారులతో ఘర్షణకు దిగే అవకాశం కూడా లేకపోలేదు.

## పారా బ్యాడ్మింటన్ మైలపల్లి అప్పారావు కు కలెక్టర్ అభినందనలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి కి చెందిన పారా బాడ్మింటన్ ప్లేయర్ మైలపల్లి అప్పారావుని కలెక్టర్ లక్ష్మీశా అభినందించారు. గుంటూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పారా స్టేట్ లెవల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన అప్పారావుని కలెక్టర్ అభినందించారు. ఈ పోటీల్లో మైలపల్లి అప్పారావు సింగిల్స్ ఎస్ ఎల్ త్రీ కేటగిరీలో స్వర్ణ పతాకాన్ని,డబుల్స్ లో కాంసం పతాకాన్ని సాధించారు. 2026 జనవరి 13 నుండి 18 వరకు ఈజిప్ట్ లో జరగబోయే అంతర్జాతీయ పారా బాడ్మింటన్ పోటీలకు వెళుతున్నట్టు తెలియజేయగా కలెక్టర్, అంతర్జాతీయ పోటీలకు అవసరమయ్యే ప్రతి సహాయాన్ని తాము అందిస్తామని, పారా క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అథ్లెట్లకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందని, వీటిని ప్రతి ఒక్కరూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇంకా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా, మోసెస్, స్పోర్ట్స్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## టి.డి. పి.శిక్షణా తరగతులలో వర్ల రామయ్య ను కలిసిన చింతల,భాడిశ



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 8( వార్త ప్రభ)** మంగళగిరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ పోలట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ని కలిసి 2006లో సర్పంచ్ ఎన్నికలకు పరిశీలకులుగా వచ్చినారు అని గుర్తు చేసిన పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి బాడిస కుటుంబరావు, లు వారిని ఆప్యాయత తో వర్ల రామయ్య పలకరించారు.

# ఘనంగా డి.ఈ.ఎఫ్ 16వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 8,(వార్తా ప్రభ ప్రతినిధి)**డీఈఎఫ్ తన 16వ వ్యవస్థాపక దినోత్సవోత్సవాలు మరియు ప్రతిష్టాత్మకమైన హెలెన్ కెల్లర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మౌనవాద సమాజంలో విద్య, బోధన, కళలు, నాయకత్వం మరియు సేవా రంగాల్లో ప్రతిభ కనబరచిన వారిని సన్మానిస్తూ, ప్రధాన ప్రవాహ అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమం నిర్వహించారు.

**హెలెన్ కెల్లర్ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు:** కె. శృతి వీణా – సెయింట్ ఆన్స్ మానోవికాస్ కేంద్ర శ్రీమతి కె.ఎం.పీ. విజయ లక్ష్మి – మడోన్నా హై స్కూల్ ఫర్ ది

**హెలెన్ కెల్లర్ విద్యార్థి అవార్డు గ్రహీతలు** కుమారి జి. లీలా సాంబ్రాజ్యం – సెయింట్ ఆన్స్ మానోవికాస్ కేంద్ర కుమారి ఏ. శ్రీహిత – మడోన్నా హై స్కూల్ ఫర్ ది డెఫ్

**అచీవర్ అవార్డు గ్రహీతలు:** కె. సాయి సందీప్ – ఉత్తమ ఉద్యోగ సృష్టికర్త / ఉత్తమ వ్యాపారవేత్త కె. గణపతి – ఉత్తమ ఉద్యోగ సృష్టికర్త / ఉత్తమ వ్యాపారవేత్త లు అవార్డులని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర లాయోలా కాలేజ్ ప్రిన్సిపాల్ రేవ్. ఫాదర్ డాక్టర్ ఎస్. మెల్కియర్, ఎస్.జె. ముఖ్య అతిథిగా హాజరై, డీఈఎఫ్ దేశవ్యాప్తంగా మౌనవాదులకు నాయకత్వం, నైపుణ్యాలు, విద్యావకాశాలు కల్పించడంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో మౌనవాద యువత ప్రదర్శించిన నృత్యం, కామెడీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెలెన్ కెల్లర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ను ప్రతిభావంతమైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు వారి శ్రమ, విద్యా ఫలితాలు మరియు సమాజ సేవకు గానూ ప్రదానం చేశారు. విజేతలకు సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు, ప్లాక్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేసి మరింత ఉన్నతతర లక్ష్యాలకు ప్రేరేపించారు. అలాగే తమ తమ రంగాలలో విశేష ప్రతిభ చూపిన మౌనవాద కళాకారులు మరియు నిపుణులకు స్పెషల్ అచీవర్స్ అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు "మౌనత్వం మహత్తును ఆపలేదని" బలంగా తెలియజేశాయి. ఈ వేడుకకు 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు మరియు నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భాగస్వాములు మరియు మద్దతుదారులకు డీఈఎఫ్ కృతజ్ఞతలు తెలిపింది.

# మీడియా అక్రిడిటేషన్ పోర్టల్ వస్తున్న సమస్యలు పరిష్కరించండి

● ఏ.పి.జె.ఎఫ్. అధ్యక్షులు శివ రాజేష్ వినతి.



**అమరావతి, డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి కార్యాలయం లో కలిసి వినతి పత్రం అందజేశారు. 2026%-%27 సంవత్సరానికి సంబంధించిన మీడియా అక్రిడిటేషన్‌లు నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రస్తుతం మీడియా అక్రిడిటేషన్ వెబ్ పోర్టల్‌లో అనేక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు తెలియజేశారు. దీనివల్ల జర్నలిస్టులకు అప్లికేషన్ ప్రక్రియలో సమస్యలు తలెత్తుతున్నాయని విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యలపై స్పందిస్తూ తక్షణమే వెబ్ పోర్టల్ లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శివ రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు ఎం. అనిల్, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమోహన్, తో పాటు మరికొందరు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# టి.డి.పి.నాయకులు నిమ్మగడ్డ శ్రీనివాసరావు అనారోగ్యం తో మృతి



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 8(వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు, సినీ నటులు నిమ్మగడ్డ శ్రీనివాసరావు (75) హైదరాబాదులోని ప్రగతి నగర్ లోనీ తన స్వగృహంలో అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. వీరికి ఒక కుమారుడు , ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన గతంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, మండల తెలుగు యువత అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి సేవలందించారు. ఎక్కడ వున్నా తెలుగుదేశం పార్టీ కీ సేవ లందిస్తూ తుది శ్వాస వరకు పార్టీ గురించి అలోచించిన కరుడు గట్టిన పసుపు బిడ్డ, రైతు బిడ్డగా అనారోగ్యం తో మృతి చెందారని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్ధన, మాజీ ఎంపీపీ వేగనేటి గోపాల కృష్ణమూర్తి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య , తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవరావు , పెనుగంచిప్రోలు సోసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ , మాజీ జెడ్ పిటి సి. లు కాకాని శ్రీనివాసరావు, గజ్జి కృష్ణ మూర్తి యాదవ్,సహకార సంఘం మాజీ అధ్యక్షులు కొల్ల రఘురామయ్య , వారి కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

## త్యాగమూర్తి తల్లి



కన్నతల్లి మనసులో
వెన్న ముద్దలున్నవి
ఆమె నోటి మాటలో
శుభములెన్నో ఉన్నవి
అమ్మ జోలపాటలో
అమృతమే చిందునది
ఆమె గొప్ప గుణంలో
ప్రేమతత్వమున్నదిజి
త్యాగానికి రూపము
అమ్మ ఇంట దీపము
ఆమె ఉంటే స్వర్గము
లేకపోతే నరకము
కన్న మనసు గొప్పది
గౌరవిస్తే మంచిది
అమ్మే కదా దేవత
చూసుకొనుట బాధ్యత

**-గద్వాల సోమన్న,**
**గణితోపాధ్యాయుడుసెల్:99664 14580**

# మండలంలో విద్యుత్ విజిలెన్స్అధికారుల తనిఖీలు



**పెడన డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):** విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్. వాసు మచిలీపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ .చిరంజీవి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు 33 బృందాలుగా ఏర్పడి 3023 గృహ సర్వీసులు 163 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేసినారు. వాటిలో 255 సర్వీసు లకు అదనపు లోడు 343కెడబ్ల్యు మొత్తానికి రూ0 4,38,800/- విధించడం జరిగింది. విద్యుత్ చౌర్యం చేయడం నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9440812091, 9440812362,9440812363 నమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో పెడన డిఈఈ సి. హెచ్. ఆర్. కె .మాణిక్యాలరావు, పెడన.ఏ ఈ. ఈ ఏడుకొండలు.పి మరియు మచిలీపట్నం డివిజన్ పరిధిలోని డిఈఈలు ఏఈలు లైన్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం.



**మచిలీపట్నం డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని 3 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 10 నుండి 21వ తేదీ వరకు ఏపీ టెట్ పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించుటకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెనమలూరు లోని అయాన్ డిజిటల్ జోన్ కానూరులోను, పెడన మండలంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల నందమూరులోను, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోనూ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సి ఉందన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మూడు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకునే విధంగా కావాల్సినన్ని బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించుటకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్క్వాడ్లుగా నియమించబడిన శాఖాపరమైన అధికారులు పరీక్షా కేంద్రాలను తరచూ తనిఖీ చేసి పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా అంతర్జాలం, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సో జిల్లా ఎస్పీ కే విద్యాసాగర్ నాయుడు, డిఇఓ జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులకు సత్కారం




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ లో డిసెంబర్ 1 నుండి 5 వరకు జరిగిన అస్మిత ఖేలో ఇండియా మహిళల వెయిట్ లిఫ్టింగ్ సౌత్ జోన్ పోటీలలో తమ కళాశాలకు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. ఈ సందర్భంగాకళాశాలలో సోమవారం పథకాలు సాధించిన క్రీడాకాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న వడ్డేపల్లి గాయత్రి 63 కేజీల విభాగంల, మొదటి సంవత్సరం బికాం చదువుతున్న బీ. ఝాన్సీ 77 కేజీల విభాగంలో స్వర్ణ పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో ఏడు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు పాల్గొనగా తమ కళాశాలకు చెందిన క్రీడాకారిణిలు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించి బంగారు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జనవరి 10 నుండి 14 తేదీలలో జరగబోయే సౌత్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు కూడా తమ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం బీకాం విద్యార్థి కొండూరు. లోకేష్ 71 కేజీల విభాగంలో ,బి.రవిచంద్ర కుమార్ 79 కేజీల విభాగంలో, ఎం శివమణికంఠ 110 కేజీల విభాగంలో, వడ్డేపల్లి గాయత్రి 63 కేజీల విభాగాలలో, బి ఝాన్సీ 77 కేజీల విభాగంలో కృష్ణ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించుటకు ఎంపికైనట్లు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని.. సహకార ఉద్యోగుల ధర్నా



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కో – ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఎదుట సంఘం ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులందరికీ ప్రొసీడింగ్స్ ఇచ్చి డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఐదేళ్లకు వేతన సవరణ చేయాల్సి ఉన్నా 2019 నుంచి 2024 వరకు చేయలేదన్నారు. వేతన సవరణ చేసే వరకు మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి చట్టప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. సహకార ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సును అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సొసైటీల కార్యదర్శులు సతీష్, పవన్ కుమార్, డి.వేణు, డి.సౌజన్య, ఎ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం"




**పెనుగంచిప్రోలు, డిశంబర్ 8( వార్త ప్రభ)** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ఆనందంగా జీవించాలి అనే ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు నిరంతరం అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో గత 40 రోజుల క్రితం కొనకంచి, నవాబుపేట, తోటచర్ల గ్రామాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో కంటిలోపములు ఉండి శుక్లముల ఆపరేషన్ చేయబడిన 90 మందికి( పోస్ట్ సర్జరీ) మరలా పరీక్షలు జరిపి వారికి కళ్ళజోడులు ఇచ్చేందుకు ఈరోజు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి వైద్య సేవలు పొందినవారు కొనకంచిలో 117, తోటచర్ల, నవాబుపేట గ్రామంలో 135 మంది మొత్తం 252 మందికి వైద్య సేవలు అందించబడినవి. ఆపరేషన్ చేయబడిన వారిలో 85 మందికి కంటి పరీక్షలు చేయబడినవి. కొత్తగా 167మందికి కంటి వైద్య సేవలు అందించబడినవి. మొత్తం 252 మంది. వారిలో కంటి లోపంలు ఉండి కళ్ళజోడులు అవసరమైన వారు 166 మంది. వీరికి త్వరలో కళ్ళజోడులను జయప్రద ఫౌండేషన్ ద్వారా అందజేయబడునని జయప్రద పౌండేషన్ కో ఆర్డి నేటర్ కట్టా నరసింహారావుతెలియజేసి న్నారు..67మందికి శుక్లముల ఆపరేషన్ చేయవలెనని డాక్టర్లు సూచించడం అయినది. వీరందరికీ త్వరలో శంకర్ చికిత్స నేత్రాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లుచేయించబడునని తెలియజేయు చున్నాము. ఈనాటి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ , ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, కొనకంచి నాయకులు నెట్టెం దుర్గ భవాని, కస్తుర్తి దశరథ రామారావు,నవాబుపేట సొసైటీ చైర్మన్ చింత వెంకటేశ్వరరావు (బుల్లి), జామ ఆనందరావు, చింతా క్రాంతి, గోగినేని శ్రీనివాస్ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఫౌండేషన్ వాలంటీర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించి ఉన్నారు. వీరందరికీ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్. ధన్యవాదములు తెలిపారు...



# త్వరలో వార్డుల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం

***చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు***
***23 వార్డులో సమస్యలు చైర్మన్ కు దృష్టికి తెచ్చిన కౌన్సిలర్ రసూల్***



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్. స్థానిక వార్డులలో పర్యటించి సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కు సూచించారు. అందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో స్థానిక కౌన్సిలర్ షేక్ రసూల్ తో కలిసి పర్యటించారు చైర్మన్. ఈ సందర్భంగా రసూల్ వారికి స్థానిక సమస్యలను వివరించారు. ముఖ్యంగా కొండపై ఉన్న నివాసాలకు మెట్ల సౌకర్యం కల్పించాలని, డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా శుభకార్యాలు చేసుకోవడానికి కమ్యూనిటీ స్థలంలో షెడ్ వేయాలని కోరారు. చైర్మన్ సమస్యలను తెలుసుకొని నివేదికను సిద్ధం చేసి పూర్తి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చూటుకుదురు శ్రీనివాస రావు,క్లస్టర్ చనుమోలు నారాయణరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, కరిమికొండ బాలాజి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ కు సేవ పురస్కారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రముఖ హెల్పింగ్ హాండ్స్ తొమ్మిదవ వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పుష్కారాలను అందించారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ మరీదు శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ట్రస్ట్ నిర్వాహకులు చిట్టేలు కోటేశ్వరరావు – చిట్టే హరీష్ లకు అందించారు. ఈ సందర్భంగా శివ రామకృష్ణ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించటం సంతోషకరమని,రాష్ట్రం లో ఎవరికి ఏ ఆపద వచ్చినా అత్యవసర పరిస్థితిలో కూడా హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ ద్వారా అనాధబాలురను చదివించటం , పేదలకు అన్నదానాలు, వస్త్రాల పంపిణీ, ప్రాణాపాయ స్థితి లో ఉన్నవారికి రక్త దానం చేయటం, అనారోగ్యానికి గురైన పేదవారికి ఆర్థిక సహాయం చేయటం వంటి పలు సేవాకార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపకులు చిట్టేలు కోటేశ్వరరావు – చిట్టే అభినందించారు.

## హేలాపురి బాలోత్సవమునకు 30 వేలు విరాళం అందించిన మారుబోయిన



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 8(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ మానవతా కార్యాలయంలో డిసెంబర్ 12, 13, 14, తేదీలలో ఏలూరులో జరుగు హేలాపురి బాలోత్సవమునకు మానవత హనుమాన్ జంక్షన్ వారు విరాళములు అందించారు. అందించిన దాతలు మారు బోయిన కోటేశ్వరరావు 30000, ఘంటా సత్యనారాయణ 5,000, కొట్నాని రామచంద్రరావు 3000, డాక్టర్ లలితా కామేశ్వరి 3000, కూరెళ్ళ సుబ్బాచారి 2,500, గూడపాటి జయరామచంద్రరావు 2000, నారగాని కొండలరావు 1,000, మొత్తం 46,500 అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి జివిఎల్ నరసింహారావు లకు అందించారు. ఈ కార్యక్రమంలో హేలాపురి బాలోత్సవ బాధ్యులు రత్నకర రావు, మానవత హనుమాన్ జంక్షన్ అధ్యక్షులు బాణాల నరసింహారావు, కృష్ణా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్లు సుబ్బారావు, సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ మూర్తి కొండలరావు, డైరెక్టర్ చలం తదితరు పాల్గొన్నారు.

# బీఫారం పొందిన ఎంపీటీసీనే ఎంపీపీ?

**విస్సన్నపేట డిసెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల ప్రజా పరిషత్తు అధ్యక్ష ఎన్నిక 11వ తేదీన 11 గంటలకు జరగనున్నదని వైసిపి పార్టీ సింబల్ ఫ్యాన్ గుర్తు పై 17 మంది ఎంపీటీసీలు గెలుపొందడం జరిగింది. నూతన ఎంపీపీ ఎన్నికకు సంబంధించి జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ద్వారా పొందే బి ఫారం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీటీసీ ఎవరు పొందితే వారే అత్యధిక మెజార్టీ సాధించే అవకాశం ఉంటుందని అనుకుంటున్నారు. ఎంపీటీసీల వరకే ఓటు హక్కు ఉంటుందని అధికారులు తెలియజేస్తున్నారు. బీఫారం నేమ్ ఆధారంగా ఓటింగ్ ప్రక్రియ నడవనున్నట్లు తెలుస్తోంది . ప్రశాంత వాతావరణంలో తొలి పావుగంటలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని విజేతను ప్రకటించే అవకాశం ఉంటుందని సర్వత్రా వినిపిస్తుంది.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం..

## -కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :**శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పేట్, చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కళ్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన మంజూరైన 30 మంది లబ్ధిదారులకు 30,03,480/- ముప్పై లక్షల మూడు వేల నాలుగు వందల ఎనభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 30 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని,పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్,కాజా, ఖాసీం, యకత్,శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్ కార్యకర్తలు,మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో తురగా దంపతులు..



**కాకినాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** యోగ గురువు రవి శంకర్ యోగ టీం 4నుండి7వరకు నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమంలో తురగా సూర్యారావు దంపతులు పాల్గొన్నారు. మాస్టర్ జగదీష్ శాస్త్రి,ఎన్టిఆర్ ఉద్యానవనం పాండురంగపురం ఆర్. కె బీచ్ రోడ్ విశాఖపట్నంలో కార్యక్రమం నిర్వహించారు. అడ్వాన్స్ మెడిటేషన్ కోర్స్ లో కాకినాడ నుండి తురగా సూర్యారావు, శేషుకుమారి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నకు సహకరించిన యోగ మాస్టర్ కృష్ణమోహన్ మరియు డివి. సుశీల మాస్టర్, విశాఖపట్నం టీమ్ భావిక కావ్య లకు తురగా సూర్యారావుదంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెడనలో పిఏసిఎస్ ఉద్యోగుల దర్నా



**పెడన,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా పిఏసిఎస్ ఉద్యోగులు తమ న్యాయసమ్మత డిమాండ్ల పరిష్కారంకోసం సోమవారం పెడన కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ 35 ను తక్షణమే అమలు చేయాలని, ఉద్యోగులకు రూ. 20 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలని వారు స్పష్టంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సహకార సంఘ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, హోదాలు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేసి హెచ్ఆర్ పాలసీ అమలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని సమాఖ్య ప్రతినిధులు కోరారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని, ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో జన్యావుల రామాంజనేయులు యార్లగడ్డ రాంమోహరావు మట్టా రవికుమార్ భోగేశ్వరావు గుడిసేవ బ్రహ్మయ్య వెంకటరత్నం పామర్తి ప్రసాద్ తోట హరిబాబు పెద్ద సంఖ్యలో పిఏసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార ఉద్యోగుల ధర్నా..




**చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపు మేరకు సహకార సంఘాల ఉద్యోగులు దర్నా నిర్వహించారు. సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐక్యవేదిక పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ పిఏసిఎస్ లలో ఉద్యోగులు నల్లరిబ్బన్లతో విధులకు హాజరై ఆందోళనకు శ్రీకారం చుట్టారు..రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఐక్యవేదిక కార్యాచరణను అనుసరించి సహకార ఉద్యోగులు సోమవారం చల్లపల్లి లోని డిసిసిబి శాఖ ఎదుట ధర్నా నిర్వహించి తమ ఆందోళనను మరో అడుగు ముందుకు వేయించారు. ఈ సందర్భంగా నల్లరిబ్బన్లు ధరించి ధర్నా నిర్వహించి నిరసన తెలియజేసిన సహకార ఉద్యోగులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దపెట్టున నినదించారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణారావు,చంద్ర రవి కుమార్ ,చక్రపాణి ,శ్రీనివాసరావు, స్వాతి , రమేష్, సోమేశ్వర రావు, వెంకటేశ్వరరావు, వెంకటేష్ లతో పాటు డిసిసిబి చల్లపల్లి శాఖ పరిధిలోని వ్యవసాయ సహకార ఉద్యోగులు పాల్గొన్నారు. ఎఎస్ఐ ఉప్పాల వెంకటేశ్వరరావు నేతృత్వంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ పుట్టినరోజు వేడుకలు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ పుట్టినరోజు సందర్భంగా బాపులపాడు మండలం పెరికిడి గ్రామంలో బోనుమీరే దయాన అనే మానసిక దివ్యాంగు రాలి కి నెల రోజులు సరిపడా నిత్యవసర వస్తువు లు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ చేతు ల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం గరికిపాటి శివశంకర్ ఆధ్వర్యంలో సాంబశివరావు రాయల్ తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో గొట్టాపు ప్రవీణ్, అంబల్ల వెంకటరంగారావు, సింగవరపు దుర్గారావు, బట్టు రత్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జీపు వేలంకు దరఖాస్తులకు ఆహ్వానం - సి.డి.పి.ఓ పద్మావతి

**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ప్రభుత్వంకు చెందిన గుడివాడ ఐ సి డి యస్ కార్యాలయంలో ఒక జీపు వేలం వేసేలా నిర్ణయించామని, ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవాలని సి డి పి ఓ ఎం పద్మావతి పేర్కొన్నారు. తమ కార్యాలయంలో ఏపీ 16 -ఎల్ -1165 నెంబర్ కలిగిన 1996 మోడల్ గల జీపు వేలం వేయనున్నామన్నారు. ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు ఈ నెల 9వ తేదీ 20వ తేదీలోగా దరఖాస్తులు చేయాలన్నారు. దరఖాస్తుదారులు 300 రూపాయల డీడీని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సమగ్ర శిశు అభివృద్ధి, సేవా పథకం అధికారిణి, గుడివాడ పేరుతో తీసి దరఖాస్తుకు జత చేయాలని సి.డి.పి.ఓ తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు బయోడేటా మరియు పూర్తి అడ్రస్సు ప్రూఫ్ లు ఉండాలని సి డి పి ఓ పేర్కొన్నారు. ఇతర వివరాలకు గుడివాడలోని తమ ఐ సి డి యస్ ప్రాజెక్టు కార్యాలయములో సంప్రదించాలని కోరారు.

# సంతోషకర వేడుకలకు ప్రతిరూపం సెమీ క్రిస్మస్ - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :**సెమీ క్రిస్మస్ వేడుకలు అంటే సంతోషానికి ప్రతిరూపం లాంటిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సర్వజనులపై క్రీస్తు దేవుని కరుణ కటాక్షాలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గుడ్ మేన్ పేటలో జాకబ్ మెమోరియల్ చర్చెస్, పాస్టర్ విజయ్ బాబుల ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యే రాముకు స్వాగతం పలుకుగా, విశ్వాసులకు అభివాదాలు చేస్తూ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం క్యాండిల్ సర్వ్ చేసిన ఎమ్మెల్యే, కేక్ కట్ చేసి క్రైస్తవ విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ క్రిస్మస్ శోభ ఉట్టిపడేలా నేడు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమనీ హర్షం వ్యక్తం చేశారు. సర్వజనులపై క్రీస్తు దేవుని కరుణాకటాక్షాలు ఉండాలని ఆయన ప్రార్థించారు. క్రైస్తవ సోదరులందరూ క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వేశపోగు ఇమ్మానుయేలు, గూడూరు సురేంద్ర, యేసబు, చిన్న, నితీష్, రవీంద్ర, సాల్మన్, విక్రమ్, పాస్టర్స్ కే ఎలిజ, రత్నాకర్ (చంటి), రాజు, ఎలీషా మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# కృష్ణాతరంగ్ యూత్ ఫెస్టివల్‌లో ప్రతిభ చాటిన ఏఎన్ఆర్ విద్యార్థులు



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** డిసెంబర్ 4, 5, 6 తారీఖుల్లో కృష్ణ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం నిర్వహించిన కృష్ణాతరంగ్ యూత్ ఫెస్టివల్‌లో ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో తన ప్రతిభను ప్రదర్శించారు. ఆన్‌ద్‌స్పాట్ పెయింటింగ్ పోటీలో ఎస్. నాగసాయి, బి.ఎస్సి ప్రథమ సంవత్సరం విద్యార్థి, ద్వితీయ బహుమతి పొందగా, ఇన్స్ట్రుమెంటల్ సోలో పోటీలో కే. సంజన, బి.ఏ ఎకనామిక్స్ ప్రథమ సంవత్సర విద్యార్థిని కూడ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కృష్ణాతరంగ్ యూత్ ఫెస్టివల్‌లో స్ఫూర్తిదాయకంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏఎన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి ఎస్ ఎస్ పద్మజ, కళాపీఠం కన్వీనర్ డాక్టర్ డి ఎస్ ప్రత్యూష, కళాపీఠం సభ్యులు సువర్ణ లక్ష్మి తదితరులు హృదయపూర్వకంగా అభినందించారు.

# రివ్యూ మీటింగ్ కు హాజరైన నూతన డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్



**విస్సన్నపేట,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలో సచివాలయ ఉద్యోగుల పర్యవేక్షణ అధికారిగా నూతనంగా నియామకం పొందిన డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ సచివాలయ ఉద్యోగులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు సచివాలయ ఉద్యోగులతో గ్రామాల వారీగా రివ్యూ మీటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల పర్యవేక్షణ నిర్వహించే డిప్యూటీ ఎంపీడీవో శివ కుమార్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక (టిడిపి) కార్యాలయంలో ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 20 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ. 10.05 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమినేతల తో కలిసి ఎమ్మెల్యే వెనినండ్ల రాము బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడివాడ నియోజకవర్గం లో రికార్డు స్థాయిలో రూ. 3.41 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు రాజీలేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ముళ్ళపూడి రమేష్ చౌదరి, కర్రె వెంకటగిరి, పొట్లూరి కృష్ణారావు, పోలాసి ఉమా, కంచర్ల సుధాకర్, రామిధేని వేణు బాబు, నిమ్మగడ్డ సత్యసాయి, గోకవరపు సునీల్, ఏసుపాదం, సింగాల రాధాకృష్ణ, బొంబాయి శ్రీను, జనసేన నేతలు సందు పవన్, కొదమల గంగాధర్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞాన ప్రతీక డాక్టర్ బీఆర్ అంబేద్కర్



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కలిదిండి మానవత శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు నూకల శ్యామలరావు గుప్తా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. కన్వీనర్ పేటేటి వివేకానంద మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ సెక్రెటరీ గోదావరి సత్యనారాయణ, డైరెక్టర్ మారుబోయిన రత్నరావు, పండు జాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి. 100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలిపారు. దేవస్థాన పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భక్తులు దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హోమ పూజల్లో దేవస్థానం ఈ.ఓ యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరసన ధర్నా



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** సహకార కేంద్ర బ్యాంకు లో విధులు నిర్వహించే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నీలామహల్ రోడ్డు లోని సహకార కేంద్ర బ్యాంకు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగాల యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన ధర్నా నిర్వహించారు. ఉద్యోగులకు గ్రాండ్యూటీ చట్టం అమలుపరచాలని, 36 జీవో అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులందరూ 5వ తేదీ నుండి పలు విధాలుగా నిరసన ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఏపీ పిఏసిఎస్ అధ్యక్షుడు టిపిఎస్ హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, ఏపీ పిఏసిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, కార్యదర్శులు హరీష్, సుజాత, ఆశ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మశుద్ధికి భగవంతుని దీక్షలు తోడ్పడతాయి - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఆత్మశుద్ధికి భగవంతుని దీక్షలు తోడ్పడతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బంటుమిల్లి రోడ్డులో శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం రాత్రి పాల్గొన్నారు. సర్వ దీక్ష దారులకు అభివాదాలు చేసిన ఎమ్మెల్యే, వారితో కలిసి భగవత్ భజనలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అయన ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే రామును శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం కమిటీ పెద్దలు ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని, శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజానీకమంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం కమిటీ పెద్దలు కొత్త వీరయ్య, తాళ్ళూరి సుబ్బారావు, గంటా ఆనంద బాబు, కొల్లిపర సాయి, యక్కలి మణిదీప్, తుంపూడి సాంబశివరావు, బుజ్జి, టి రమణ గోపి, ఫణి, కె. రామచంద్ర రావు, శ్రీమన్నారాయణ, అయ్యప్ప, భవాని తదితర దీక్షా దారులు వందలాదిగా పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక పామర్రు రోడ్డు కోతి బొమ్మ సెంటర్ వద్ద ఉన్న ప్రభావతి గార్డెన్స్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రతి నెల ఒకటి, మూడవ ఆదివారాల్లో రోటరీ ఆధ్వర్యంలో పినమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ వారి సహకారం తో అందించే ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సి సూర్యచంద్రరావు, గుళ్లపల్లి కిరణ్ బాబు లు ప్రోగ్రాం కన్వీనర్లుగా వ్యవహరించిన ఈ క్యాంపులో ఎముకలు, కీళ్లు, గుండె, మధుమేహానికి, సంబంధించి ఆయా వైద్యులు 45 మంది రోగులను పరీక్షించి, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షిత, డాక్టర్ రేవతి వారి వారి విభాగాలలో వైద్య సేవలు అందించారు. రోటరీ క్లబ్ సెక్రటరీ జి. కిరణ్ పూర్వాధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు సి సూర్యచందరరావు ఎ మారుతీకుమార్ ఎ జె ప్రసాద్. ఎస్ ఉదయకుమార్ రాజు నర్సింగ్ హెడ్ జివి రాఘవమ్మ పలువురు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖో ఖో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మడక ప్రసాద్



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** సోమవారం ఏలూరు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోకో ఎలక్షన్స్ లో అధ్యక్షులుగా మడకా ప్రసాద్ ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ప్రసాద్‌కి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ రంగ ప్రసాద్, గౌతమ్ స్కూల్ డైరెక్టర్ అవినాష్ మరియు ఖో ఖో సంఘం జిల్లా సెక్రటరీ మద్దినేని సత్యప్రసాద్ లు అభినందనలు తెలియజేశారు.

# గుడివాడ మానవతా ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ తరగతులు..

- ఫైనల్ ఎగ్జామ్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినీ విద్యార్థులు నగదు, మెమోంటోలు, ప్రశంసాపత్రాలు..



**గుడివాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** సోమవారం ఉదయం ఎ.జి.కె. హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి లు క్రమశిక్షణ, చదువు యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేసారు. యాన్యువల్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనపరిచిన వారికి 9వ తరగతి, 10వ తరగతి లలో ప్రథమ బహుమతిగా నగదు 500 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 300 రూపాయలు చొప్పున ఇవ్వడమైనది. మెమెంటోలు, సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. 11 గంటలనుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతా శాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, కో చైర్మన్ అన్నపురెడ్డి గోపీరెడ్డి, మానవతాసభ్యులు బ్రహ్మయ్య లు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ గురైన బాధితులకు అండగా నిలిచిన యాదవ నేతలు..

● మృతి చెందిన సభ్యుడి కుటుంబం తోపాటు హాస్పిటల్లో చికిత్స పోతున్న మరో ముగ్గురికి తలా లక్ష 5000 చొప్పున ఆర్థిక సహాయం






**విజయవాడ, డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, ఉయ్యూరు పట్టణంలో కరెంటు షాక్ కు గురై గాయాలపాలై వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మరియు చనిపోయిన బాధిత కుటుంబము లకు యాదవ కుటుంబ సభ్యులు అందరూ కలిసి సంఘాలకు, రాజకీయాలకు అతీతంగా మనసున్న యాదవులుగా ఆ కుటుంబాలకు రాష్ట్ర నలుమూలల నుండి అందించిన సహాయం మొత్తం 4,20,000. మంగళగిరి ఎన్.అర్.ఐ.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేకల వెంకట సాయి, విజయవాడ బెస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరిపర్తి సురేంద్ర, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జొన్నలగడ్డ రాము, ఈ ప్రమాదంలో చనిపోయిన జొన్నలగడ్డ పృథ్వీనాథ్ కుటుంబాన్ని ఉయ్యూరు టౌన్లో వారందరినీ వ్యక్తిగతంగా కలిసి ఒక్కొక్క కుటుంబానికి 105000/- ఒక లక్ష ఐదు వేల రుపాయిలు చొప్పున ఆర్థిక సహాయం మానవత్వం మూర్తిభవించిన యాదవ నాయకులు నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం రాజకీయ వ్యవహాల కమిటీ చైర్మన్ గోరిపర్తి శ్రీనివాసరావు యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి వీర్ల నాని యాదవ్, నున్న మాజీ సర్పంచ్ మరియు విజయవాడ రూరల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు జీతం శ్రీనివాసరావుయాదవ్ తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద మనసుతో యాదవ్ ఆత్మ బంధువులు అందించిన సహాయం ఆ కుటుంబ సభ్యులకు అందించి ఆ కుటుంబాలకు భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని చెప్పడం జరిగింది. బాధిత కుటుంబాలకు 100 రూపాయల నుండి 25,000 రూపాయల వరకు పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించిన వారు ఉన్నారని "వార్తా ప్రభ"కు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తమ విజ్ఞప్తికి స్పందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఎంత డబ్బు ఇచ్చామని కాదనీ, మనమందరం సాటి యాదవులుగా కష్టం వచ్చినప్పుడు అండగా ఉండి మనోధైర్యం కల్పించి తీరు అభినందనీయం అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అఖిల భారత యాదవ మహా సంఘ సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్ పేర్కొన్నారు.ముందు ముందు కూడా మన జాతిలో ఏ కష్టం వచ్చినా మనమందరం అండగా ఉండాలని మీ అందరికీ కూడా పేరుపేరున అఖిల భారత యాదవ మహా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ వీర్ల నాని యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. స్ఫూర్తిదాయకంగా బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన యాదవ ఆత్మీయ నాయకులకు, తమ శక్తి కొలది ?100 తో సహా సహకారం అందించిన ప్రతి ఒక్కరికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# మన హస్తకళా వైభవం.. సాంస్కృతిక సౌరభం..

● హస్తకళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమాలు ● ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు జాతీయ హస్తకళా వారోత్సవాలు ● కళాకారులకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కృషి ● రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్






**విజయవాడ, డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** మన హస్తకళా వైభవం.. సాంస్కృతిక సౌరభాలకు నెలవని.. హస్తకళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు, సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలతో కృషిచేస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ (ఏపీహెచ్‌డీసీ) చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ సోమవారం నగరంలోని గాంధీనగర్ లేపాక్షి ఎంపోరియంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా ఏపీహెచ్‌డీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న వైఎస్ఆర్ కడప జిల్లా, వోనిపెంటలో గురుశిష్య హస్త్‌శిల్ప్ ప్రశిక్షణ్ ప్రోగ్రామ్ (జీఎస్‌హెచ్‌పీపీ) ద్వారా 30 మంది ఇత్తడి, కంచులోహపు హస్తకళాకారులకు శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 12న పల్నాడు జిల్లా, దుర్గిలో 30 మంది కళాకారులకు డిజైన్ అభివృద్ధి వర్క్‌షాప్, 13న తిరుపతి జిల్లా, మాధవమాల, శ్రీకాళహస్తిలో కలప చెక్క కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ, 14న అనకాపల్లి జిల్లా, కె.డి.పేటలో 50 మంది కళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ, డిసెంబర్ 15-21లో రాజమహేంద్రవరంలో 40 మంది కళాకారులతో ఏడు రోజుల గాంధీ శిల్ప్ బజార్, 17న నంద్యాల జిల్లా, ఆల్లగడ్డలో 50 మంది శిలా శిల్పకళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ ఉంటుందన్నారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2023, 2024 సంవత్సరాలకు సంబంధించి హస్తకళా అవార్డుల ప్రదానోత్సవం డిసెంబర్ 9న న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జరగనుందని, మన రాష్ట్రం నుంచి ముగ్గురు కళాకారులు అవార్డులు అందుకోనుండటం మనకు గర్వకారణమన్నారు. డి.శివమ్మ (తోలుబొమ్మలాట, శిల్పగురు అవార్డు), గోర్స సంతోష్ (ఏటికొప్పాక బొమ్మలు, జాతీయ అవార్డు 2024, పి.విజయలక్ష్మి (కలంకారి హ్యాండ్ పెయింటింగ్, జాతీయ హస్తకళా అవార్డు 2023)లు గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నట్లు వివరించారు. గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్యులు ఎస్.సవిత, చేనేత, హస్తకళల గౌరవ సలహాదారు సుచిత్రా ఎల్లా, అధికారులు రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధికి, హస్తకళాకారుల సంక్షేమానికి విశేష కృషిచేస్తున్నారని, ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కళాకారులకు అవసరమైన చెక్కను అందుబాటులో ఉంచేందుకు ఉడ్ బ్యాంక్‌లను అందుబాటులోకి తేవడం జరుగుతోందని డా. పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, లేపాక్షి ఓఎస్‌డీ ఐవీ లక్ష్మీనాథ్, ఎంపోరియం మేనేజర్ ఎం.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 8న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..

## -జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియ

**విజయవాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** డిసెంబర్ 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# ఐజేయూ జాతీయ ప్లీనరీ

## బ్రోచర్ ఆవిష్కరణ!



**విజయవాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ 11 వ జాతీయ ప్లీనరీ బ్రోచర్ ను సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, లోక్ సభ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఆవిష్కరించారు. మంత్రి కొలుసు పార్థసారథి కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఫిబ్రవరిలో ఐ.జే.యూ. 11 వ జాతీయ ప్లీనరీ విజయవాడలో జరగనున్నది.దేశం నలుమూలల నుండి ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కు అనుబంధంగా ఉన్న 27 రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన 350 మంది ఎన్నికైన ప్రతినిధులు ప్లీనరీకి హాజరుకానున్నారు. ప్లీనరీని విజయవంతం చేయడానికి విజయవాడ పౌరసమాజ ప్రముఖులతో ఇటీవల ఆహ్వానసంఘం ఏర్పాటు అయ్యింది.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) చీఫ్ పాట్రన్ గా, సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ చైర్మన్ గా, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.జయరాజ్ కోశాధికారిగా ఈ ఆహ్వానసంఘం ఏర్పాటు అయ్యింది. ప్లీనరీని పురస్కరించుకుని ప్రచురించ తలపెట్టిన సావనీర్ బ్రోచర్ ను సోమవారం మంత్రి కార్యాలయంలో ఆవిష్కరించారు. విజయవాడలో ఫిబ్రవరిలో తలపెట్టిన ప్లీనరీ విజయవంతం కావాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.జే.యూ. సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్, ఎ.పి.యు.డబ్ల్యు.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కే.జయరాజ్, ఉపాధ్యక్షుడు చావారవి, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి.నాగరాజు, ఎ.పి.ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు సాంబశివరావు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి సేకరించిన సంతకాల ఫామ్స్ ను జోగి రాజీవ్ కి అందజేసిన వైసీపీ నాయకులు

● మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయటాన్ని వ్యతిరేకస్తూ వెలగలేరు లో సంతకాలు సేకరణ





**జి.కొండూరు,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయటాన్ని వ్యతిరేకస్తూ ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజక వర్గంలోని జి.కొండూరు మండలంలోని వెలగలేరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్,ఎన్టీఆర్ జిల్లా వైసీపీ యువజన సెక్రెటరీ యర్రగుంట సుకుంద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో సంతకాలు సేకరించారు.రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలో కొనసాగించడాన్ని వ్యతిరేకస్తూ గ్రామంలో 1300 మంది సంతకాలు చేసినట్లు సుకుంద్ తెలిపారు.సేకరించిన సంతకాల ఫామ్స్ ను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జి.కొండూరు మండల అధ్యక్షుడు జడ రాంబాబు సారథ్యంలో ఆ పార్టీ యువనేత జోగి రాజీవ్ కు వెలగలేరు గ్రామ పార్టీ నాయకులతో కలిసి సోమవారం అందజేశామని సుకుంద్ తెలిపారు. అనంతరం జోగి రాజీవ్ ని వెలగలేరు వైసీపీ నాయకులు శాలువాతో సత్కరించామన్నారు.

**మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గం:జోగి రాజీవ్**

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ అన్నారు.మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయటం వల్ల పేదవాళ్లకు వైద్య విద్యను దూరం చేయడమేనని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెయ్యల ప్రతాఫ్,మండల యువజననాయకుడు కొవ్వల అశోక్, జి.కొండూరు మండల ఐటీ వింగ్ రెడపంగల అఖిల్, వెలగలేరు గ్రామ వైసీపీ మాజీ అధ్యక్షుడు సూరపనేని నాగేంద్ర, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంజి దేవమాతరవు, మల్లాది తుఫాన్ రాజ్,పార్టీ సీనియర్ నాయకులు చలువాది నాగరాజు, చనమోలు సుబ్బారావు, వంగూరి సురేష్, యర్రగుంట కోటయ్య, యుర్రగుంట సురేష్,కొర్లపాటి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువ మేధతో నవ ఆవిష్కరణలు

● ఆర్‌టీఐహెచ్ తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు ● ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ,డిసెంబర్ 8 (వార్తాప్రభ) :** యువ మేధస్సు నవ ఆవిష్కరణలకు దోహదం చేస్తోందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు వడుతున్నాయని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్-విజయవాడ స్పోక్ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌లో యువత వివిధ సమస్యలకు చూపిన సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మోడళ్ల కంటే 60 శాతం తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ప్రోస్తెటిక్ చేతిని విష్ణు అసిస్టివ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రదర్శించింది. అదేవిధంగా ఎస్ఆర్ఎం వర్సిటీ-టీమ్ స్కైవర్క్స్ బృందం స్వయం నియంత్రిత డ్రోన్ లాస్ట్-మైల్ డెలివరీ వ్యవస్థను ప్రదర్శించింది. మారిస్ స్టెల్లా కళాశాల విద్యార్థులు సామాజిక ప్రభావం కలిగించే పలు సాంకేతికతలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ యువ ఆవిష్కర్తలు, విద్యార్థి పరిశోధకులను ఆర్‌టీఐహెచ్‌తో పాటు కలెక్టరేట్‌లోని ఇగ్నైట్ విభాగం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసేందుకు ఈ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలోప్రోగ్రామ్ అసోసియేట్స్ జి.సుజాత, సౌమ్యా మనోజ్, ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రకటన

**మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు, విజయవాడ**

**ఓ.ఎస్. 173/2009**

**బిట్వీన్ :-**

1. Bevara Suri Babu(Died)
2. Kurra Gangadhara Rao
3. Kurra Venkata Lakshmi
4. Kurra Veera Satish alb
5. Kurra Anusha
6. Dammalapati Venkateswara Rao
7. Bevara Uma Maheswara Rao
8. Bevara Durga Bhavani
9. Adduri Rajarajeswari
10. M/s. TEAM PRIME SPACES PRIVATE LTD., Rep : by its Director

..... వాదులు

మరియు

1.Kalapala Shyam, Father's Name not known, Near Veda Raja Talkies, Eluru, Now at C/o. V. Veeranjaneyulu, D.No. 32-13/53, Mugalrajpuram, Vijayawada. ... 3వ ప్రతివాది
2. Menti Papa Rao, S/o. Narayana, D.No. 16/270, Satyanarayanapuram, Gudiwada, Now at C/o.V.Veeranjaneyulu, D.No. 32-13/53, Mugalrajpuram, Vijayawada. ... 4వ ప్రతివాది
3. Vangalapudi Janardhana Rao, Father's Name not known, D.No. 21-9-200, Mathuranagar, Vijayawada. ... 5వ ప్రతివాది
4. Muppirisetti Siva Parvathi Govinda Kumar, Son of Anjaneyulu, D.No. 9-346, Rajendra Nagar, 4th Lane, Gudiwada, Now at C/o. Trimurthulu, Durga Agraharam, Vijayawada. ... 10వ ప్రతివాది
5. Garlapati Radha Krishna Murthy, Father's Name not known, Nandigama Village, Pedana Mandal, Now at C/o. C.V.S.R. Anjaneyulu, D.No. 31-12-31, DBRK Road, Machavaram, Vijayawada. ... 11వ ప్రతివాది
6. Mannam Anand Kumar, Son of Kotaiah, D.No. 60-17-9, Navodaya Colony, Mogalrajapuram, Vijayawada-10. ... 14వ ప్రతివాది
7. Kemisetti Naga Malleswara Rao, Father's Name not known, Resident of Raja Rajeswaripet, Vijayawada. ... 16వ ప్రతివాది
8. Chekka Srinivasa Rao, Father's Name not known, D.No. 2-71, Main Bazar, Mangalagiri, Now at Burra Sankara Narayana, D.No. 20-6-130/1, 5th Cross, Ramalingeswarapet, Vijayawada. ... 17వ ప్రతివాది
9. Chekka Kumar Jayadev, Father's Name not known,D.No. 2-2, Main Bazar, Mangalagiri, Now at Burra Sankara Narayana D.No. 20-6-130/1, 5th Cross Road, Ramalingeswarapet, Vijayawada. ... 18వ ప్రతివాది
10. Guttula Venkateswara Rao, Father's Name not known, Krishnalanka, Vijayawada. ... 19వ ప్రతివాది
11. Maddula Venkata Satyanarayana, Father's Name not known, Resident of D.No. 11-8-10, Jagannadham Street, Vijayawada. ... 22వ ప్రతివాది
12. Vinnakota Kaleswara Rao, Father's Name not known, D.No. 42-4-78, Ramakrishnapuram, Vijayawada. ... 26వ ప్రతివాది
13. Dasari Gopala Krishna, Son of Satyanarayana, D.No. 77-60-3/2, Block No. 60, Payakapuram, Vijayawada-15. ... 27వ ప్రతివాది
14. Bandaru Lakshmi Kantha Rao, Father's Name not known, D.No. 59-13-7, Ramachandra Rao Nagar, Vijayawada. ... 28వ ప్రతివాది
15. Marla Rajasagar, Father's Name not known, D.No. 25-4-768/2, Vishpuri Colony, Kazipet, Now at D.No. 92-35, Makinavari Street, Kothapet, Vijayawada-1. ... 31వ ప్రతివాది
16. Chekuri Padmanabham, Father's Name not known, D.No. 40-50-6/3, Kailasapuram Road, Santhosh Nagar, Visakhapatnam, Now at C/o. V. Veeranjaneyulu, D.No. 32-13/53, Mogalrajapuram, Vijayawada. ... 32వ ప్రతివాది
17. Tirumalaraju Veera Venkata Satyanarayana, D.No. 2-275, Kongodu Village, Karava Mandal, Now at D.No. 20-14-34, Old Raja Rajeswaripet, Vijayawada. ... 33వ ప్రతివాది
18. M. Sridhar, Father's Name not known, Quarters No. C-36, Srirampur Colony, Adilabad District now at C/o. K. Raja Rao, D.No. 90-40, Makinavari Street, Kothapet, Vijayawada. ... 40వ ప్రతివాది
19. Katumala Murthy, Father's Name not known, Quarters No. C-36, Srirampur Colony, Now at C/o. D.No. 30-13-12, Seetharamapuram, Vijayawada. ... 42వ ప్రతివాది
20. Karri Lakshmi Narayana Reddy, Father's Name not known, Plot No. D-4, Road No. 3, Bank Colony, Vijayawada. ... 44వ ప్రతివాది
21. Banavat Gopi Nayak, Father's Name not known, Nakarikallu, Mandal, Chejarla Post, Now at C/o. Kedraiah Plot No. 2393, Rajeev Nagar, Payakapuram, Vijayawada. ... 49వ ప్రతివాది
22. Shaik Karremulla, Son of Shaik Deenavali, Muslim, Tadakamalla Check Post, Bangarugadda, Miryalaguda, Nalgonda Road, Meede Narasaiah Colony, Nalgonda District, Now at D.No. 9-3-30, 1 Town, Brahmin Street, Vijayawada. ... 51వ ప్రతివాది
23. Veeranki Siva Prasada Rao, Father's Name not known, D.No. 61-12/4-15, Gayatri Street, Ramalingeswara Nagar, Patamata, Vijayawada. ... 52వ ప్రతివాది
24. Mukta Ahammad, Father's Name not known, Kothapet, Vijayawada. ... 53వ ప్రతివాది
25. Chinta Satyanarayana Raju, Father's Name not known, D.No. 28-17-28, Ramamandiram Street, Arandalpet, Vijayawada. ... 54వ ప్రతివాది
26. Siddamsetti Anil Kumar, Father's Name not known, D.No. 23-28-20/5, Adavi Seshagiri Rao Street, Lakshmi Nagar, Satyanarayanapuram, Vijayawada. ... 55వ ప్రతివాది
27. Karbuja Dharmendar, Son of Mallaiah, Ganesah Nagar, Jagityala, Now at Flat No.221, Saishnavi Towers, Satyanarayanapuram, Vijayawada. ... 57వ ప్రతివాది
28. Yalavarthi Venkateswara Rao, Father's Name not known, D.No. 73-6-13, Siva Sankara Nagar, Patamata, Vijayawada. ... 58వ ప్రతివాది
29. Kikkisetti Venkata Nageswara Rao, Father's Name not known, Quarter No. BDE-19, K.T.P.S. C Colony, Palavancha Town, Now at BL Kantha Rao, D.No. 59-13-7, Ramachandra Rao Nagar, Vijayawada. ... 59వ ప్రతివాది
30. Kikkisetti Sivaram, Son of Panduranga Rao, SR No. 170, Sanjeevareddy Nagar, Hyderabad, Now at BL Kantharao, D.No. 59-14-9, Ramachandra Rao Nagar, Vijayawada. ... 60వ ప్రతివాది
31. Borra Venkata Satyanarayana, Father's Name not known, D.No. 41-10-20, Flat No. S.F-2, Siri Bhaskara Sadan, Krishnalanka, Vijayawada-13. ... 62వ ప్రతివాది
32. Vadlapudi Janardhan, Father's Name not known, Beside Paipula Complex, Madhura Nagar, Vijayawada. ... 66వ ప్రతివాది
33. Tirumalaraju Satya Raja Sekhara Varma, Son of Veera Venkata Satyanarayana Raju, Plot No. 182, Sardhar Patel Nagar, Kukatpalli Housing Board Colony, Hydernagar, Hyderabad, Now at C/o. C.V.S.R. Anjaneyulu, D.No. 31-12-31, DBRK Road, Machavaram, Vijayawada. ... 68వ ప్రతివాది
34. Tummalapalli Balakrishna, Son of Purushotham, D.No. 3-2-7, Jagityala, Kareemnagar District, Now at D.No. 5-6-59/45, Tammikrishna Vari Street, Lambadipet, Vijayawada. ... 69వ ప్రతివాది
35. Shaik Dastagiri, Father's Name not known, Kammaripalem, Vijayawada. ... 70వ ప్రతివాది
36. Shaik Basha, Son of Shaik Pedda Khasim, D.No. 16-5-20, Poormanandampet, Vijayawada. ... 71వ ప్రతివాది
37. Anupa Srinivasulu, Father's Name not known, D.No. 21-10-1/16B, Ambedkar Colony, 2nd Lane, Mutyalampadu, Vijayawada. ... 72వ ప్రతివాది
38. Mallapalli Kanaka Durga, D/o. Suryanarayana, D.No. 21-10-1/16B, Ambedkar Colony, 2nd Lane, Mutyalampadu, Vijayawada. ... 73వ ప్రతివాది
39. Chandu Srinivasa Rao, Father's Name not known, D.No. 31-9-10/2, Flat No. S-1, Second Floor, Vijaya Lakshmi Apartments, Maganti Vari Street, Maruthi Nagar, Vijayawada. ... 79వ ప్రతివాది
40. Aaraveeti Venkateswara Rao, Father's Name not known, D.No. 26-7-18, Kambala Peta, Rajahmundry, Now at D.No. 40-1-2, Adarsha Road, Labbipet, Vijayawada. ... 80వ ప్రతివాది
41. Desu Mallikharjuna Rao, Son of Bala Gurunadham, D.No. 33-26-32A2, Chalamala Vari Street, Kasturibaipet, Vijayawada. ... 81వ ప్రతివాది
42. Annadanam Venkata Naga Gayatri Hanumath Prasad, S/o. Chidambara Sastry, D.No. 4-245/1, Anumalli Peta, Desaipet, Vetapalem Village, Now at C/o. Akali Durga, D.No. 9-3-35, Kothapet, Vijayawada-1. ... 84వ ప్రతివాది
43. Lingamallu Venkata Jagannadha Kishore, Father's Name not known, Flat No. 10, Sri Chakra Apartments, Back Side of Eenadu, Seethammadhara, Visakhapatnam, Now at D.No. 11-25-65, Bavannarayana Street, Vijayawada-1. ... 85వ ప్రతివాది
44. Gamepudi Srinivasa Rao, S/o. Jamalaiah, Business, Resident of D.No. 24-1-33/2, Sambamurthy Road, Bavajipet, Vijayawada-3. ... 86వ ప్రతివాది
45. Sangasetty Govindu, S/o. Appa Rao, Business, Resident of Chinta Chettu Road, Ayodya Nagar, Vijayawada. ... 87వ ప్రతివాది
46. Mathamsety Annapoorna, W/o. Madhava Rao, Properties, Resident of D.No. 11-24-55, Bhavannarayana Street, Vijayawada, Krishna District. ... 105వ ప్రతివాది
47. Yelavarthi Nagamani, Wife of Yalavarthi Venkateswara Rao, House Wife, D.No. 73-6-13, Siva Sankara Nagar, Patamata, Vijayawada. ... 107వ ప్రతివాది
48. Veeranki Mahalakshmi, Wife of Veeranki Siva Prasad Rao, House Wife, Resident of D.No. 61-12/4/15. Gayatri Street, Ramalingeswara Nagar, Patamata, Vijayawada. ... 108వ ప్రతివాది
49. Panchaparvala Sita Kumari, Wife of Panchaparvala Shaym Sundar Babu, House Wife, Resident of Opp : Netaji School, Bhavanipuram, Vijayawada. ... 109వ ప్రతివాది
50. Bellamkonda Jyothi, Wife of Bellamkonda Yedukondalu, House Wife, Resident of Mango Market, Kedareswrapet, Vijayawada. ... 110వ ప్రతివాది
51. Kruttiventi Ganga Devi, Wife of Kruttiventi Bapi Raju, House Wife, Resident of Surya Apartments, Pinnamaneni Poli Clinic Road, Moghalrajapuram, Vijayawada. ... 111వ ప్రతివాది
52. Tellakula Anupama, Wife of Tellakula Venkata Ramana, House Wife, Resident of D.No. 9-3-35, Kothapet, Brahmin Street, Vijayawada. ... 112వ ప్రతివాది
53. Parvathaneni Sowjanya, W/o. Late Parvathaneni Venkata Narasimha Rao, House Wife, R/o. D.No. 4-69, Flat No. 306, Vasundhara Orchids, Gollapudi, Vijayawada Rural Mandal, Krishna District. ... 114వ ప్రతివాది
54. Parvathaneni Harischandra Prasad, S/o. Late Parvathaneni Venkata Narasimha Rao, House Wife, R/o. D.No. 4-69, Flat No. 306, Vasundhara Orchids, Gollapudi, Vijayawada Rural Mandal, Krishna District. ... 115వ ప్రతివాది
55. Chigurupati Anusha, D/o. Late Late Parvathaneni Venkata Narasimha Rao, House Wife, R/o. D.No. 4-69, Flat No. 306, Vasundhara Orchids, Gollapudi, Vijayawada Rural Mandal, Krishna District. ... 116వ ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదులు 3, 4, 5, 10, 11, 14, 16, 17, 18, 19, 22, 26, 27, 28, 31, 32, 33, 40, 42, 44, 49, 51, 52, 53, 54, 55, 57, 58, 59, 60, 62, 66, 68, 69, 70, 71, 72, 73, 79, 80, 81, 84, 85, 86, 87, 105, 107, 108, 109, 110, 111, 112, 114, 115 మరియు 116 ల హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 10-12-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరందరు ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)

**K.V. Bhanu Murthy**

వాదులు తరుపు అడ్వకేట్, విజయవాడ.

08-12-2025.


**Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188**